పెరుగుతున్న మరణాల సంఖ్య

- ప్రభుత్వాస్పత్రిలో మరో శిశువు మరణం
- ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ ప్రభుత్వాస్పత్రిలో శిశు మరణాల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆదివారం కూడా శిశువు మృతి చెందింది. శిశువు బంధువులు సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లోని ఎంసిహచ్ విభాగం ఎదుట ఆందోళన చేపట్టారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌కు చెందిన కొండేటి చిన్ని, అతని భార్య కృపారాణి ని డెలివరీ కోసమని ఈ నెల 4వ తేదీన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. రెండు రోజుల అనంతరం పురిటి నొప్పులతో కృపారాణి ఇబ్బంది పడుతున్న వైద్యులు చోద్యం చూస్తూ డెలివరీ చేయలేదని ఆరోపించారు. చివరికి కృపారాణి ప్రాణాల మీదికి వస్తుందని తెలుసుకొని 8వ తేదీన డెలివరీ చేశారు. అప్పటికే ఉమ్మనీరు తాగిన శిశు మరణించింది. విషయాన్ని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువెళ్లినా తమ తప్పేమీ లేదని, సరైన సమయంలోనే వైద్యులు డెలివరీ చేశారని చెప్పడం చెప్పినట్టు పేర్కొన్నారు. బాధిత బంధువులు మాత్రం మహిళ డాక్టర్లు కనీసం కనికరం లేకుండా తోటి మహిళా పురిటినొప్పులను కూడా పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



శిశు మరణ విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బాధితులకు అండగా నిలబడి వారితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా ఇన్‌చార్జి శేఖర్ ,జిల్లా కో కన్వీనర్స్ జగన్ మహారాజ్, శంకర్ నల్లగొండ మండల కన్వీనర్ సైదులు, ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల నిర్లక్ష్యం లేదు...

డాక్టర్ అరుణకుమారి (ఇంచార్జ్ సూపర్డెంట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్గొండ)

జరిగిన విషయాన్ని పూర్తిగా బాధితుల బంధువులకు వివరించాం. డాక్టర్లది ఎలాంటి నిర్లక్ష్యం లేదు. వారి డ్యూటీ వాళ్ల కరెక్ట్‌గానే చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి నార్మల్ డెలివరీ కోసం 36 గంటలు అబ్జర్వేషన్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ సీరియస్‌గా ఉంటే అప్పుడు సెక్షన్‌కి వెళతారు. బాధితుల బంధువులకైతే పూర్తిగా విషయాన్ని వివరించాము. ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే కంప్లైంట్ రాసి ఇవ్వమని చెప్పాం. వారు కంప్లైంట్ రాసి ఇస్తే ఎంక్వైరీ కమిటీ వేసి విచారిస్తాం.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం రాత్రి శాలిగౌరారం టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా రాగి రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కడేరు రవికుమార్, ఉపాధ్యక్షులుగా చింతిరాల పురుషోత్తం, మన్నే దేవయాని, కోశాధికారిగా చినేని కిషోర్, కార్యదర్శులుగా పి మల్లేష్, ఎస్ భగత్, కె లింగయ్య, టి వనజాత, ఎండి ముజీబ్ నాయక్, ఎం పద్మలత, మహిళా కన్వీనర్ గా వై మానస, సోషల్ మీడియా కన్వీనర్ గా ఎం చంద్రశేఖర్, క్రీడా కన్వీనర్ గా సిహెచ్ జ్యోతి, పత్రిక కన్వీనర్ గా ఎస్ కె అల్లావుద్దీన్, అకాడమిక్ కన్వీనర్ గా వి నాగయ్య, జిల్లా ప్రతినిధులుగా ఎండి రఫీ, ఏ శంకర్, సిహెచ్ యశోద, ఎన్ చక్రపాణి, గౌరవ సలహాదారులుగా కే రాములు, కె మహబూబ్ రెడ్డి, కే లింగారెడ్డి ఎన్నికయ్యారు.

తెలంగాణ కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి



- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పుట్టుక నీది చావు నీది. ..బతుకంతా దేశానిదని నినదించడమే కాకుండా తన జీవితాన్నంతటినీ తెలంగాణకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రజాకవి కాళోజి నారాయణరావు అని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సాంఘిక చైతన్య స్ఫూర్తిని కలిగించారని, స్వతంత్ర ఉద్యమంలోనే కాకుండా, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్లాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాళోజిది ప్రజల గొడవ అని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డా. మహమ్మద్ హసేనా అన్నారు. సోమవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణారావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, తెలుగు అధ్యాపకులు గోవర్ధనగిరి, లింగస్వామి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు కోటయ్య, శివరాణి, సావిత్రి పాల్గొన్నారు.



మిర్యాలగూడ: మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాలోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కాళోజి చిత్రపటానికి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ హాజీ, సీనియర్ అసిస్టెంట్ యూసుఫ్, జూనియర్ అసిస్టెంట్ లు జమాల్ హారిక,సంపత్, రికార్డు అసిస్టెంట్ అమీర్, తదితర సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

అన్యాయాన్ని ఎదిరించే వాడే నాకు ఆరాధ్యుడు అన్న కాలోజీ స్ఫూర్తిని విద్యార్థులు విద్యార్థుల దశ నుంచే అలవర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాలవాడిలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవాన్ని కాలోజీ 110వ జయంతిని ఒకల్వాడి గ్రంథాలయంలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మక్లా నాయక్, శేఖర్ రెడ్డి ,జయరాజు ,నీలియ, ధాశివ,దేవి, ఘనంగా కాళోజీకి నివాళులు అర్పించారు.

నకిరేకల్ : తెలంగాణ భాషను నిలబెట్టిన భాషోద్యమకారుడు కాళోజీ అని ప్రసిద్ధకవి మునాసు వెంకట్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి, తెలంగాణ భాష ఉద్యమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య , అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీశ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మహాకవి కాళోజీ నారాయణ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి,మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, కో ఆప్షన్ సభ్యులు రుద్రవరం యాదయ్య ,కాంగ్రెస్ నాయకులు గంట శ్రీనివాసరెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) శాఖ మహాసభలను జయప్రదం చేయండి

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 10 నుండి 30వ తేదీ వరకు జరిగే సిపిఎం శాఖ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు సోమవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల పట్టణ కమిటీ సమావేశం మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఉద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి మూడు సంవత్సరాల నుండి నిర్వహించిన ప్రజా ఉద్యమాలను చర్చించి భవిష్యత్తులో నిర్వహించాల్సిన ఉద్యమాలను నిర్దేశించుకునేందుకు మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల వరదలు వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, చెన్న బోయిన నాగమణి, కొప్పుల అంజయ్య, కొంటెపాక కృష్ణ, ఎరకలి అంజయ్య, సాకుంట్ల నరసింహ, బహు రోజు ఇందిర, సైదులు, లక్ష్మీ స్వరూప, పరమేశ, ఉపేందర్, లక్ష్మీ నరసయ్య, పన్నాల శశికళ, తడిసిన శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రహరీ గోడ పడిపోయింది.. దారి వెడల్పు అయ్యింది

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల చుట్టూ ప్రహరీ గోడ ఉంది. కార్యాలయాలకు వెళ్లేందుకు మూసి రోడ్డు నుండి దారి ఉంది. కానీ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శివాజీ నగర్ వీధి గుండా స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయానికి వెళ్లేందుకు కొంతవరకు గోడను కూలగొట్టి బాటను ఏర్పరచుకున్నారు. అదే మాదిరిగా వెలుగు కార్యాలయం సమీపంలో మోటార్ సైకిల్ పోయేంత ఉన్న దారి వద్ద ప్రహరీ గోడ కూలిపోయింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో చిన్నదారి కాస్త పెద్దదారిగా మారిపోయింది. ప్రస్తుతం మోటార్ సైకిల్ లతోపాటు ట్రాక్టర్లు, ఆటోలు ప్రయాణిస్తున్నాయి. ఇదే విషయంపై స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ ను వివరణ కోరగా విషయం తన దృష్టికి రాలేదని పరిశీలిస్తానని తెలిపారు.

క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మిర్యాలగూడ నియోజకవర్గం క్రైస్తవ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముండ్లగరి కాంతయ్య అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాధుల స్థలం కేటాయింపు, ప్రహరీ గోడ, గేటు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్, ముఖ్య సలహాదారు సిహెచ్ సాల్మన్, ఉపాధ్యక్షులు ఎలిషా రోశయ్య, కోశాధికారి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ కాశీమల్ల చార్లెస్ బెంజమిన్, హెంద్రీ మోజెస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇజ్రాయిల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాబురావు, సుకుమార్, మనోజ్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను సన్మానించిన రైస్ మిల్లర్స్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్ మాలెంపాటి ఐఏఎస్ ను సోమవారం మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ఆసియా ఖండంలోనే రైస్ ఇండస్ట్రీస్ మిర్యాలగూడ పేరుగాంచిందని, పట్టణ పరిసర ప్రాంతాలలో రైస్ మిల్లుల ధాన్యం సేకరణ, లేవీ, కస్టమ్ మిల్లింగ్ తదితర మిల్లర్ సంబంధించిన వివరాలను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు తెలియజేశారు.

సీఎంను కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమండల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని అదేవిధంగా మండల స్థాయిలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అదేవిధంగా వారి సమస్యల పరిష్కారం కృషి చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్



నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలోని హై స్కూల్ గ్రౌండ్ లో సబ్ జూనియర్స్ బాలుర ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ను ఎంపిక చేసినట్లు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14 నుండి 16 వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని జే.ఎన్.ఎస్ స్టేడియంలో జరిగే 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ కర్ర వీరా రెడ్డి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, ఉపాధ్యాయులు లగిశెట్టి సత్యనారాయణ, రాజేందర్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్య కుమార్, కవిత, అంజి, రాజ్యలక్ష్మి, ముత్తు పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- చిట్యాల



మున్సిపల్ కార్మికులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని సీఐటీయూ, అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన యూనియన్ నాయకులు, అఖిల పక్ష నాయకుల సమావేశంలో మున్సిపల్ కార్మికులకు తగిన వేతనాలు పెంచాలని పలువురు పట్టుబట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచడం సరికాదని, కార్మికులందరికీ వేతనాలు పెంచాలని కోరారు. ప్రభుత్వ జీవో 60 ప్రకారంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి అందరికీ వేతనాలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ వీరేంద్ర మాట్లాడుతూ కొత్తగా కొంతమంది కార్మికులకు పెంచిన వేతనాన్ని ఈ నెల నుంచి నిలిపి ,మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో వేతనాల సవరణ మీద తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్‌కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి వేతనాలపై తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో పలువురు నాయకులు, కార్మికులు ఆందోళన విరమించారు .అనంతరం చైర్మెన్ చిన్న వెంకట్ రెడ్డికి, కమిషనర్ వీరేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, నారబోయిన శ్రీనివాసులు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ సర్పంచ్ గుండెబోయిన సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, బీజేపీ నాయకులు చికిలమెట్ల అశోక్ ,కూరెళ్ళ శ్రీను, సిపిఐ నాయకులు ఎస్‌కే.షరీఫ్, టీడీపీ నాయకులు ఆరూరి సత్తయ్య, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

భద్రతా చర్యలు పకడ్బందీగా ఉండాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భద్రతా చర్యలు పకడ్బందీగా ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజుతో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ... పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారన్నారు. బాధ్యులైన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్ సి. ప్లాంట్ డీఎస్పీ రవీందర్, ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుబలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందనిఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సాగర్ నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం నాగార్జున సాగర్ లోని తన నివాసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ

నవతెలంగాణ -క్లాక్ టవర్

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ నేరుగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు.

హోంగార్డుల సంక్షేమానికి కృషి

జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డుల సంక్షేమం కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న 26 మంది హోం గార్డ్ లకు వారి పిల్లలు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ స్కాలర్‌షిప్ లు, పిల్లల పెళ్ళిలకు ఆర్థిక సహాయం, మెడికల్ రీయింబర్స్‌మెంట్, విధి నిర్వహణ లో మరణించినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డీయస్పి రమేష్,ఏ.ఆర్ డియస్పీ శ్రీనివాసులు, హెూం గార్డ్ ఆర్ఐ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

పల్లె రోడ్ల ప్రయాణం.. నరక యాతన..!

- ఓవైపు కంప చెట్లు - మరోవైపు గుంతల రోడ్లు
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ -పెద్దవూర



ఓ వైపు వైపు గుంతల రోడ్లు.. మరో వైపు బురద రోడ్లు, ఇంకో వైపు కంప చెట్లు తో నిండిన రోడ్లు.. మండల వ్యాప్తంగా ఏ గ్రామం వెళ్లినా ఏ దారిలో వెళ్లినా రోడ్ల పరిస్థితి ఇంతే.రహదారులన్నీ ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షానికి మరింత అధ్వానంగా తయారయ్యాయి. గుంతల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇవే రోడ్లపై నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు వెళుతున్నా వాటి మరమ్మతులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండలంలో ప్రమాద రహదారులు

మండలంలోని నాయినవాని కుంట ఆర్చి నుంచి పర్వేదుల,తుమ్మ చెట్టునుంచి పులిచర్ల, బసిరెడ్డి పల్లి నుంచి పెద్దగూడెం, కొత్తలూరు నుంచి పెద్దగూడెం, బాసోని బావి స్టేజి నుంచి ఉట్లపల్లి, పులిచర్ల నుంచి ఉట్లపల్లి, కొత్తలూరునుంచి కొట్టాల,వెల్మగూడెం నుంచి బసిరెడ్డి పల్లి రోడ్డు, పులిచర్ల నుంచి పోతునూరు, కొత్త గూడెం నుంచి అలవాల రోడ్డు,పెద్దగూడెం స్టేజీ నుంచి కొత్తలూరు గ్రామీన రహదారులు ఒక వైపు గుంతలు, కమ్మేసిన కంప చెట్లతో వాహన దారులను ఇబ్బందులు పడుతున్నారు. కంప చెట్లు కండ్లకు, ముఖానికి తగిలి గాయాలవుతున్నాయని ఆవేదన వ్యకం చేస్తున్నారు. ఈ రోడ్లు దాదాపు కొన్నేండ్ల నుంచి దెబ్బతిని ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు అనేక ఇబందులు పడుతున్నారు. ఎన్నోసార్లు కిందపడి గాయాలయ్యాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చామని, పత్రికల్లో నెలకొకసారి రోడ్ల గురించి కథనాలు వస్తున్నా స్పందన లేదని వాహనదారులు పేర్కొంటున్నారు.

రెండు ఫీట్ల లోతులో గుంతలు

కొంతమంది రైతులు ఈ రహదారులను తవ్వి పైపు లైన్లు వేసుకుని శాశ్వత మరమ్మతులు చేయకపోవడంతో రెండు ఫీట్లలోతు గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలంగుంతల్లో పోసిన మట్టిపై ద్విచక్ర వాహనాలు జారీ కిందపడుతున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులకు రోడ్డుతవ్వి పైపు లైన్ వేశారు. కానీ గుంతలు పూడ్చకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాలకు గుంతల్లో మట్టి కొట్టుక పోయి చాలా లోతు గుంతలు ఏర్పడ్డాయి.రోడ్లన్నీ బురదనీరుతో నిండి వాహనదారులు భయంతో వాహనాలు నడపవలసిన పరిస్థితి, కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారులలో ఎప్పుడు సూసిన వాహనాలతో రద్దీగా ఉంటాయి.హాలియా, పెద్దవూర నుంచి స్కూల్ బస్సులు, ట్రాక్టర్లు,లారీలు,ట్రాళీలు,కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు వెళుతుంటాయి.ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో బీటీ రోడ్డు మొదలుకొని పలు రోడ్లు అస్తవ్యస్తంగా గుంతలు పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, పాలకులు,సంబంధిత అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మార్పు కనిపించడం లేదు

నులక వెంకట్ రెడ్డి,కొత్తలూరు

గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగానే ఉన్నాయి. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామీణ రోడ్లలో ఎలాంటి మార్పు లేదు. రోజు రోజుకు రోడ్ల దుస్థితి దారుణంగా తయారవుతుందన్నారు. ఇకనైనా గుంతలు పూడ్చి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com



దుప్పట్లు, బెడ్‌షీట్ల పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిదిలోని కూచిపూడి గ్రామంలో వరద బాధితులకు మెట్టు వీర నారాయణ తన మిత్రుల సహాయంతో 250 కుటుంబాలకు దుప్పట్లు,బెడ్ షీట్లను వారి తల్లిదండ్రులు పుల్లయ్య రాజ్యం , మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు మాట్లాడారు. వరద బాధితుల భాదలను తెలుసుకున్న మెట్టు వీర నారాయణ తన మిత్రుల సహకారంతో 250 కుటుంబాలకు కప్పుకోవడానికి బెడ్ షీట్లు, దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలని వరద బాధితులకు ఆపన్న హస్తం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపంగు సుధాకర్,మెట్టు పుల్లయ్య రాజ్యం ,ప్రసాద్, త్రివేణి, నాగేంద్ర బాబు, రాజశేఖర్, రమేష్, సుందర్ రావు పాల్గొన్నారు.

కూలిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అనేక ఇండ్లు నేలమట్టం అయిన, దెబ్బతిన్న ఇండ్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా జరిగిన సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హుజూర్ నగర్‌లో అనేక ఇండ్లు కూలిపోయాయని వారం రోజులు అవుతున్నా నేటికి అధికారులు కూలిన ఇళ్లను పరిశీలించలేదని అన్నారు. వెంటనే అధికారులుఅన్ని గ్రామాలలో పర్యటించి ఇండ్లు కూలిన వారికి నష్టపరిహారంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాల వల్ల రాకపోకలు నిలిచిపోయి కార్మికులకు పనులు దొరకక అనేక ఇబ్బందులు పడుతూ జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ములకలపల్లి శ్రీను, ఉప్పుతల గోవిందు, చింతకాయల సీతయ్య, ఇంటి తిరుపతయ్య, పంగ కృష్ణరవి, చింతకాయల శ్రీను పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఆక్రమణలు.. రోడ్లపై నిలుస్తున్న వరద

ఆక్రమణకు గురైన నాలా.. జలమయంగా మారిన మెజారిటీ వార్డులు
లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం.. ఎస్‌వీ ఇంజనీరింగ్ కళాశాలలోకి చేరిన వరద
అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ.. రాకపోకలకు తీవ్ర అంతరాయం





నవతెలంగాణ-సూర్యాపేట

అనుమతులు లేకుండా యథేచ్ఛగా భూములను ఆక్రమిస్తూ ఇండ్ల కట్టడాలు చేపట్టడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరంతా రోడ్లపై నిలిచి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాలు అతలాకుతలంగా మారిన విషయం తెల్సిందే. కాగా వీటిలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇదిగాక పలు వార్డులలో మాత్రం వరద నీరు రోడ్లపై చేరి నివాసాల్లోని ప్రజలు బయటకి రాని దుస్థితి నెలకొంది. ప్రధానంగా పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా విస్తరించింది. ఈ క్రమంలో ఇక్కడ అక్రమ నిర్మాణాలు, అక్రమ వెంచర్లు యథేచ్ఛగా సాగుతున్నాయి. రియల్ఎస్టేట్ వ్యాపారస్తులు పురపాలక సంఘం ద్వారా అరకొర అనుమతులు తీసుకుని రోడ్లు, డ్రైనేజీ కాలవలు లేఅవుట్‌లో చూపకుండానే అమ్ముకుంటున్నారు. దీంతో వర్షాకాలం సమయంలో వరద నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది.

ఆక్రమణలకు గురైన నాలా..

అదేవిధంగా ఖమ్మం ఎక్స్ రోడ్ లోగల మూసి కాలువ నుండి నాలా 60 ఫీట్ల రోడ్డు నుండి ఈశ్వర థియేటర్ వర్కు పొడుగూతా విస్తరించి ఉన్నది. ఈ నాలాను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో నాలా పలుచోట్ల కుదించుకుపోయింది. అదేవిధంగా సద్దుల చెర్వు, పుల్లారెడ్డి, నల్ల చెర్వుల పరిధిలోని ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో కొంతమంది ఇండ్లను నిర్మించడంతో వరద నీరు రోడ్ల పైకి, నివాసాల్లోకి వస్తున్న దుస్థితి ఏర్పడింది. ఇదిగాక రియల్టర్లు పంట కాలువలను, మూసి డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూడ్చివేసి వెంచర్లు చేశారు. ఈ విధంగా ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాలు చోటుచేసుకోవడంతో వరద నీరు ప్రవహించే దారిలేక ఇక్కడ ఎగువ, దిగువ వార్డులలో గల రోడ్లపై ఎక్కడికక్కడే నిలిచిపోయి జలమయంగా మారాయి.

ఇదే వర్షం మరో 24 గంటలు పడితే ప్రమాదం తప్పదని ఆ ప్రాంతవాసులు ఆందోళన పడ్డారు. ఇండ్లలోకి మోకాళ్లలోతు పైకి వరద నీరు చేరడంతో ఆ సమయంలో ఆ ప్రాంతా వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. అక్రమ కట్టడాలపై కౌన్సిలర్లు పలుమార్లు



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. మెజారిటీ వార్డులో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వాటిని నిర్మూలించాలని పలుమార్లు జరిగిన కౌన్సిల్ సమావేశాలలో



మొత్తుకున్నారు. అయినప్పటికీ అధికార్లలో స్పందన కరువైంది. దీంతో అక్రమ నిర్మాణాలకు అదుపులేకుండా పోయింది. నూతన కలెక్టరేట్ ప్రాంతానికి వెళ్లాలంటే ఇదే వార్డులో గల 60 ఫీట్ల ఎక్స్చేంజ్ రోడ్ల గుండా వెళ్లాల్సి ఉంది. కానీ వరద నీటిలో రోడ్డు కనుమరుగైంది. అదేవిధంగా పట్టణంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలోకి వరద నీరు భారీగా చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఇందిరమ్మ కాలనీలో వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది.

స్థానిక డి మార్ట్ ఎదురుగా వరద నీరు నిలిచి రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్న సమయంలో మున్సిపల్ అధికారులు, పలువురు కౌన్సిలర్లు, సిబ్బంది లోతట్టు ప్రాంతాలను పర్యటించి ప్రొక్రేన్లు ఏర్పాటుచేసి నీరు నిలవకుండా ట్రెంచింగ్లులు కొట్టించారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించారు. కానీ వర్షాలు కురిసినప్పుడు మాత్రమే అధికారులు స్పందిస్తున్నారే తప్ప.. దీనికి శాశ్వత పరిష్కారం చూపని దుస్థితి నెలకొంది. వార్డులలో వెలసిన అక్రమ వెంచర్ల కారణంగానే వరద నీరు నిలుస్తోందని అదేవిధంగా నాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం వలన నాలా కుదించుకుపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే ఆనవాయితీగా భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరంతా రోడ్లపై ,కాలనీలో నిలిచి ఇండ్లలలోకి చేరుతున్న విషయం బహిరంగమే.ఇప్పటికైనా అధికారులు వీటిపై కఠిన నిర్ణయాలు తీసుకొని అక్రమ కట్టడాలను తొలగించి వర్షాల సమయంలో వచ్చే వరద ను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



రైతులందరికీ రుణమాఫీ చేయాలి


- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులు కిచ్చిన రుణ మాఫీని వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ వి ధానాలతో రైతులు అయోమయా నికి గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవటంతో రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకర్లు రెండు లక్షలకు పైగా వున్న బకాయిలు ముందస్తుగా చెల్లిస్తేనే రుణమాఫీ వస్తుందని చెప్పి రైతులు నుంచి డబ్బులు కట్టించుకుంటున్నారని ఆరోపించారు. రుణమాఫీ రాక భారీ వర్షాలకు పంటలు మునిగిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం శోచనీయమన్నారు. అల్పపీడన ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇసుక మేటలు పెట్టిన భూములను సర్వే చేసి రైతులకు తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య, నాయకులు రామకృష్ణా రెడ్డి, కొండారెడ్డి, పిచ్చయ్య, స్టాలిన్ రెడ్డి, విజయలక్ష్మి, స్వరాజ్యం పాల్గొన్నారు.

రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రం నుండి సంగెం వరకు గుంతల మయమైన రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో చిల్పకుంట్ల రోడ్డు వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రం నుండి తిమ్మాపురం వరకు రోడ్డు మంజూర అయిందని 348 లక్షల నిధులు నిధులతో రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపడుతామని శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. గుంటలను పూడిపించి వెంటనే పునర్నిర్మాణం చేయకపోతే, పోరాటాన్ని ఉధృతం చేస్తామని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు, దీక్షలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం మండల నాయకులు సామ సురేందర్ రెడ్డి కందాల కృష్ణారెడ్డి బొజ్జ శ్రీను, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల తిరుమలేష్ మల్లయ్య మహేష్ పాల్గొన్నారు.

ముక్త్యాల బ్రాంచ్ కాలువకు నీటిని విడుదల చేయాలి

- కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముత్యాల బ్రాంచ్ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి అని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, అన్నెం పాపిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ముక్త్యాల బ్రాంచ్ పరిధిలోని హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో వరి నాట్లు పూర్తికాలేదు అని, కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేక వరినాట్లు ఆగుతున్నవి తక్షణమే విద్యుత్తు కూడా పునరుద్ధరణ చేసేందుకు విధిగా కృషి చేయాలని కోరుతూ నార్లు ముదిరిపోతున్నవి కావున తక్షణమే నీటి విడుదల చేసేందుకు చొరవ తీసుకొని రెండు నియోజకవర్గ పరిధిలో వరి నాట్లు పూర్తయ్యేందుకు కృషి చేయాలని అట్లాగే రామచంద్రపురం వద్ద సాగర్ కెనాల్కు పడిన గండిని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని దాదాపుగా 30% వరినాట్లు పూర్తికాలేదు నార్లు ముదిరిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున కాలువ పనులను తక్షణమే పూర్తి చేసే విధంగా నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నీటి విడుదల చేయాలని కౌలు రైతు సంఘం పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని శివాలయం వీధిలో దెబ్బతిన్న ఇళ్ళను రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పస్యా పద్మ సందర్శించారు ఈ సందర్భంగా అకాల వర్షాలకు ఇండ్లలో ఉన్న చాలామంది చిన్నారుల పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు తడిసి వరదలకు కొట్టుకపోయిన విషయాన్ని గ్రహించి సామాజిక కార్యకర్త ఆకుల రాము కు విషయం తెలియజేశారు. రాము పట్టణానికి చెందిన విద్యా దాత ఊరే వెంకయ్య ఇందిర దంపతులు మరియు మల్లోజు శ్రీనివాస చారి అంజలి దంపతులకు విషయం తెలియజేయగా వారు స్పందించి వారు సాయి తేజ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు కౌ లు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ గర్నె శ్రీను శ్రీదేవి పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల నుంచి కాపాడాలి

- సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మేళ్లచెరువు

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలంటూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్టు పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేళ్లచెరువు చింతలపాలెం మండలాల్లో ప్రజలు విశ్వజ్వరాలతోటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం సంబంధిత అధికారులు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించడంలో వైఫల్యం చెందుతున్నారని వారు ప్రభుత్వాన్ని విమర్శించినారు. హాస్పటల్లో ప్రజలకు అందుబాటులో మందులు లేక ప్రైవేటు హాస్పటల్ వెళ్తున్నారు. ప్రజలకు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి శానిటైజర్ మాస్కులు ప్రజలకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలపాలెం మండలంలో కిష్టపట్టే ప్రాంతంలో గ్రామాల్లో క్యాంపులు నిర్వహించాలని వారు అన్నారు. ప్రజలకు కావాల్సిన మందులను ప్రభుత్వం వెంటనే అందించాలని వారన్నారు. డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ గుండు సైదులు పి వెంకటేశ్వర్లు కాసిం సైదా మదర్ దస్తగిరి జానయ్య శ్రీను పరుశురాం చంద్రరావు పాల్గొన్నారు.

'పరిసరాల శుభ్రత పాటించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమలిపురి కాలనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దోమల నివారణ నిమిత్తం (ఆల్ఫా సైపర్ మెత్రిన్) పౌడర్‌ను నీటితో కలిపి పాఠశాల మొత్తం పిచికారి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ అనంతలక్ష్మి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది యాతాకుల మధుబాబు, మీనా కుమారి, ఉపాధ్యాయులు లింగయ్య పాల్గొన్నారు.

క్వారీలో గల్లంతైన మృతదేహం లభ్యం




నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని బొప్పారం నాపరాయి క్వారిలో గల్లంతైన హీరా(56) మృతదేహం సోమవారం దొరికింది. వారిలో నీటిని వాడడానికి మోటార్ బిగించగా ఇటీవల కురిసిన వర్షాలకు అధిక మొత్తంలో నీళ్ల రావడంతో మోటార్ మునిగిపోగా దానిని తీసేందుకు రైతులకు హీరాని కూలీకి తీసుకువచ్చాడు. శనివారం మోటారు బయటకు తీసే క్రమంలో హీరా నీటిలో మునిగిపోయాడు. ఆ రోజు నుండి ఆదివారం రాత్రి వరకు పోలీసులు స్థానికులు గజఈతగాళ్ల సీసీ కెమెరాలతో పాటు ఫైర్ సిబ్బంది వెతికినా ఆచూకీ లభించలేదు. కాక సోమవారం ఉదయం హీరా శవం నీటిపై తేలగా బయటకు తీసిన స్థానికులు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. హీరా కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై. సైదులు గౌడ్ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నేరేడుచర్ల



డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహనా కార్యక్రమాన్ని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్లో పోలీసు కళాబృందంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్‌కు, మహిళలపై వేధింపులు జరిగితే షీటీం వాట్సాప్ నెంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. టీ సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి హైస్కూల్ ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ సైదులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య గోపయ్య క్రిష్ణ, నాగార్జున, చారి పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలవాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి .మధు



నవతెలంగాణ-సూర్యాపేట

భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లులతో కలిసి సోమవారం స్థానిక ఇమామ్ పేట్‌లోని హెచ్‌పిసిఐ కంపెనీ కార్మికుల నుండీ నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోనీ ఖమ్మం, విజయవాడ లను వరదలతో ముంచి ఆస్తి, ప్రాణ నష్టం చేసినా బాధిత కుటుంబాలకు అండగా ఉండేందుకు గాను సీఐటీయూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుల్లో బాగంగా విరాళాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏండ్ల తరబడి చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణకు గురై భారీ వర్షాలు వచ్చినప్పుడు వరదలతో పట్టణాలు, గ్రామాలకు గ్రామాలు ముంపుకు గురై ప్రాణ , ఆస్తి నష్టం జరుగుతుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రతి కుటుంభానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణం లోని సుధాకర్ పివిసీ కంపెనీ నుండీ వరద నీరుతో సుందరయ్య నగర్ లో ఇండ్లు కోల్పోయిన పేద కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, మల్సూర్, మంగయ్య, ఖాజా, వెంకన్న పాల్గొన్నారు.

పది రోజులుగా దంచికొడుతున్న వానలు

- రెండు వేల ఎకరాల్లో పంట నష్టం

నవతెలంగాణ-మునగాల

పది రోజులైనా వదలని వర్షాలతో ప్రజలు తిప్పలుపడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నెల 31న వర్షాలు మొదలైయ్యాయి. ఆ ప్రభావం తగ్గక ముందే తిరిగి ఈనెల 5 మరో అల్పపీడనం ఏర్పడటంతో నిత్యం వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఫలితం ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలౌతున్నారు. మండలంలో అనేక పల్లపు ప్రాంతాలు జలమ యం అయ్యాయి. ఆకు పాముల, ముకుందాపురం, మునగాల, మాధవరం, గ్రామాలలోని ఎస్సీ కాలనీల ఇళ్ళలోకి వరద నీరు చేరింది. నామవరం, మాధవరం చెరువులు నిండి అలుగులు పోస్తుండటంతో మొద్దుల చెరువు వాగు మస్తుగా పొంగి ప్రవహిస్తుంది. వరద ఉధృతికి వాగు పరివాహక ప్రాంతాల్లో సాగు చేసిన వరి పంటలు పూర్తిగా మునిగి పోయాయి. గత పది రోజులుగా వరి పంటలు కానరాకుండా నీరు పారటంతో మొక్కలు మొత్తం పాసి పోయాయి. ఇలా వరదలు వచ్చి వాగులు పొంగటంతో ఐదు మండలాలకు చెందిన రైతాంగం తీవ్రంగా నష్టాల పాలైయ్యారు. మునగాల, గరిడేపల్లి, చిలుకూరు, హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాలకు చెందిన వందలాది మంది రైతులు



భూముల్లో ఇసుక మేటలు పెట్టాయి. సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు రైతుసంఘం నాయకులు తెలుపుతున్నారు. పది అడుగుల ఎత్తులో వరదలు పారటంతో వాగు వెంట వున్న విద్యుత్ మోటార్లు నీటిలో కొట్టుకుపోయాయి. ఆదివారం తాడువాయి సమీపంలో ఎర్ర చెరువు వెంట వున్న వరద కాల్వకు గండి పడటంతో సుమారు 70 ఎకరాల్లో వరి పంటలు నీట మునిగిపోయాయి. వరి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల వరకు నష్ట పరిహారం అందించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కాళోజి నారాయణరావు కృషి మరువలేనిది



సూర్యాపేట కలెక్టరేట్..

- కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- జిల్లాలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల్లో సామాజిక రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు కాళోజి కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో కాళోజి నారాయణ రావు జయంతి (తెలంగాణ భాష దినోత్సవం)ని నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి రచనల స్ఫూర్తి ఇమిడి ఉందని అందుకే కాళోజి జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ అప్పారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ కిషన్,సంక్షేమ అధికారులు అనసూర్య, శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట: ప్రజా కవి, పద్మ విభూషణ్ గ్రహీత కాళోజి నారాయణరావు తెలంగాణ సమాజం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి



సూర్యాపేట..

ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. నా గొడవ అంటూ రచనలు చేసి ప్రశ్నించాలని ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన కవి కాళోజి అన్నారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని కవిత రూపంలో ప్రశ్నించి ప్రతి ఒక్కరు చైతన్యాన్ని నింపారన్నారు. ఆయన ఆశయ సాధనకు



మునగాలలో..

ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మున్సిపల్ కౌన్సిలర్లు తాహెర్ పాషా, మడిపల్లి విక్రం, బి ఆర్ ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, మొరిశెట్టి శ్రీనివాస్, సుంకరి రమేష్, అంగిరేకుల నాగార్జున, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, సల్మా మస్తాన్, రేణు బాబు బొలిశెట్టి మధు,తాహెర్, బత్తుల జానీ యాదవ్, బత్తుల రమేష్, సయ్యద్, పూర్ణ శశికాంత్ తదితరులున్నారు.

మునగాల: మండల కేంద్రంలో స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం ప్రజా కవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్, రిటైర్డ్ ఐఏఎస్ ఎంవి.రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నారాయణరావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కంది బండ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఉప్పుల యుగేందర్ రెడ్డి,ఉడుం కృష్ణ, శంకర్, గంధం సైదులు,దేవబత్తిని లలిత దేవి, చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

నూతనకల్ : కాళోజి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో రుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ నకిరేకంటి చిరంజీవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు ఆకారపు ఉపేందర్,పాముల కృష్ణయ్య, సారగుండ్ల శ్రీను, ఇరుగు వెంకన్న, సూరారపు మహేష్, పాల్వాయి అజయ్,



నూతనకల్..

పాల్వాయి ఉపేందర్,మొండి కత్తి పరశురాములు,రమణ, మహేష్, మానస, శ్రీహరి,ప్రవీణ్ యశ్వంత్ ప్రవీణ్ పాల్వాయి పరుశురాములుపాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని నారాయణపురం జడ్పీహైస్కూల్లో కాళోజి జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు గుజ్జుల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై వెంకటేశ్వర్లు కే వీరబాబు జి శాంతా కుమారి వి నరసింహారావు మల్లేశ్వరరావు ఎం సీతారామరెడ్డి స్వరూప ఆసిఫ్ పాల్గొన్నారు.

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా చైతన్యమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుర్కపల్లి కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సోమవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తిరుమలాపూర్ గ్రామంలో తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ నియమకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామలకిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నియోజకవర్గ మండల స్థాయి నాయకులకు చైర్మెన్ చైతన్య మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, చాడ కర్నాకర్‌రెడ్డి, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

చెట్టుకుఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోచంపల్లి మండలపరిధిలోని సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...రావుల నాగేష్ తండ్రి అంజయ్య(32) ఆటో డ్రైవర్.ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం 06:00 గంటలకు రావుల నగేశ్ ఆటో కిరాయికి ఇంటి నుండి వెళ్ళి, కుటుంబ ఆర్థికసమస్యల వలన, జీవితంపై విరక్తి చెంది 11:30 గంటలకు సమయంలో పోచంపల్లి నుండు కొత్తగూడెం వెళ్ళే దారిలో, పిల్లాయిపల్లి కాలువ సమీపంలో గల ఫారెస్ట్‌లోకి వెళ్ళి నైలాన్‌తాడుతో చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.మృతుని భార్య ధనలక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యాశాఖలో ఏం జరుగుతోంది?

- విధులు నిర్వర్తించకుండా సెలవులోకి వెళ్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు
- రాజకీయ, అధికారుల ఒత్తిళ్లు కారణమా! అవినీతి ఆరోపణలా!
- విద్యాశాఖలో పడకేసిన పాలన
- కొత్త జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించిన ప్రభుత్వం
- పాఠశాలలో పనిచేయకుండా విద్యాశాఖ కార్యాలయంలో ఏండ్లగా తరబడి పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వర్తించే వారి కన్నా సెలవులోకి వెళ్తున్న పర్వం ఎక్కువగా కనబడుతుంది.ఈ సంఘటనలతోని జిల్లాలో విద్యాశాఖలో ఏం జరుగుతుందని గుసగుసలు వినబడుతున్నాయి. జిల్లాలో విద్యా శాఖలో మూడేండ్లుగా లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇటీవల కొత్త ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు,బదిలీలను కల్పించారు. ప్రమోషన్లు, బదిలీలు అయిన తర్వాత విద్యాశాఖలో పని చేసే జిల్లా విద్యాశాఖ అధికారులు సెలవుల్లోకి వెళ్లారు.ఇన్ని రోజులు విధులు నిర్వర్తించిన వారు ఎందుకు సెలవుల్లోకి వెళ్తున్నారని సందేహంగా, ప్రశ్నార్థకంగా ఉందని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారుల రిటైర్మెంట్ ఈ నెలలో ఉన్న ఎందుకు సెలవు పెట్టారన్నది ప్రశ్నార్థకంగా మారింది. విద్యాశాఖ అధికారుల పైన రాజకీయ, అధికారుల ఒత్తిళ్ల, లేక ఏదైనా అవినీతికి పాల్పడ్డారని అనే అంశం జిల్లాలో చర్చనీయాంశమైనది.

జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ కె.నారాయణరెడ్డి సెలవుల్లోకి వెళ్ళగానే విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రశాంత్‌రెడ్డిని ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించారు. 15 రోజులు ఇన్‌చార్జిజిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తించి నారాయణరెడ్డి బాటలోనే ప్రశాంత్‌రెడ్డి సెలవులపై వెళ్లారు. విద్యాశాఖలో ఏ పనినైనా సమర్థవంతంగా నడిపించే ప్రశాంత్‌రెడ్డి సెలవుల్లోకి ఎందుకు వెళ్లారన్న చర్చ జరుగుతుంది. విద్యాశాఖలో సెలవుల పర్వంతో విద్యాశాఖలో పాలన కుంటుపడింది. అధికారుల సెలవులతో విద్యా శాఖలో ఏ పనులు సాగకుండా,ఏ ఫైలు కూడా ముందుకెళ్లే పరిస్థితి లేదు.

పర్యవేక్షణ లేని జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని గతంలో విద్యాశాఖకు వినతి

నారాయణపురం ,చౌటుప్పల్, బొమ్మలరామారం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా, విధులు నిర్వర్తించకుండా ఉంటూ పాఠశాలకు వచ్చినట్టు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేస్తూ కాలం వెళ్లదీశారు. స్వయంగా ప్రజాసంఘాల నాయకులు ఈ విషయాన్ని బయటికి తీసి వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనకు వినతిపత్రాన్ని గతంలో అందజేసి, నిరసన కార్యక్రమాలు చేపట్టగా స్పందించిన జిల్లా విద్యాశాఖ వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మండల విద్యాధికారులు జిల్లా విద్యాధికారుల అండదండలతోనే ఉపాధ్యాయులు అలాంటి చర్యలకు పాల్పడ్డారని గతంలో ప్రజాసంఘాల నాయకులు తెలియజేశారు.ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులపై రాష్ట్ర విద్యాశాఖ ఏమైనా చర్యలు తీసుకుంటుందని భయంతో సెలవుల్లోకి వెళ్లారా లేక అవినీతి పాల్పడ్డారా అనే విషయం సందేహం కలిగిస్తుంది.



కొత్తగా నియమించబడిన జిల్లా విద్యాధికారి

జిల్లా విద్యాశాఖలో సెలవుల పర్వంతో పాలనకు అంతరాయం కలగడంతో గతంలో నల్లగొండ డైట్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూనే గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన కానుగుల నర్సింహను జిల్లా విద్యాశాఖ అధికారిగా వారం రోజుల కింద ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ అధికారైన విధులు నిర్వర్తిస్తాడా లేక సెలవుల్లోకి వెళ్తాడా అన్న గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఒకపక్క ఉపాధ్యాయులు లేక ఖాళీ పోస్టులతో కాలమెళ్లదీస్తున్న పాఠశాలలు చాలా ఉన్నాయి.పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు జిల్లా కార్యాలయంలో ఏండ్ల తరబడిగా ఎందుకు పని చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎవరైతే ఉపాధ్యాయులు ఉన్నారో వారిని తొందరగా పాఠశాలలకు పంపించాలని కోరుతున్నారు.

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



మిషన్ భగీరథలో 8ఏండ్లుగా పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.శ్రీను అధ్యక్షతన భువనగిరి జిల్లాకేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కనీస వేతనం ప్రభుత్వమే నేరుగా బ్యాంక్ ద్వారా రూ.26 వేలివ్వాలని కోరారు.రాత్రి పగలు పనిచేస్తున్న మిషన్ భగీరత కార్మికులు ప్రమాదాలకు గురైతున్న కనీసం టార్చ్‌లైట్ ఇచ్చి ప్రమాదాల నుండి కాపాడాలని, సేఫ్టీ మేజర్స్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.20 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, సంపత్‌కుమార్,కుమారస్వామి, నాయకులు పంబేరఉపేందర్, మహేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

10,11వ తేదీల్లో మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ



బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసి వెంటనే పూర్తి చేయాలని, బునాదిగాని కాలువ ద్వారా గోదావరి జలాలను అందించాలని, మూసీ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10,11వ తేదీల్లో చేపట్టిన మోటార్ సైకిల్‌యాత్రను, కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. సోమవారం మోటార్ సైకిల్‌యాత్రకు సంబంధించిన కరపత్రాలను సుంకిశాల గ్రామంలో విడుదల చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2006లో ప్రారంభమైన బునాదిగాని కాలువ 18 ఏండ్లవుతున్నా కాలువను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరందించే విషయంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. బీబీనగర్ మండలం మక్తాఅనంతారం నుండి వలిగొండ మండలం పహిల్వాన్‌పురం మీదుగా అడ్డగూడూర్ మండలం ధర్మారం వరకు 98.64 కీ.మీ కాలువ తీయాల్సి ఉండగా కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే పనులు జరిగాయన్నారు కాలువ పరిధిలోని 259 కాల్వర్టులు, బ్రిడ్జిలు అవసరం ఉండగా కేవలం 33మాత్రమే నిర్మించారని 18 ఏండ్లుగా కేవలం 33 కోట్ల పని జరిగిందన్నారు పనులు పూర్తి కావడానికి 260 కోట్ల ప్రతిపాదనలు ఉంటే నిధుల మంజూరులో తీవ్రమైన జాప్యం జరుగుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పీఎస్‌ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, నాయకులు పైళ్ల ఉపేందర్ రెడ్డి,మంగబాలయ్య, పోలేపల్లి పెద్దస్వామి,కాటేపల్లి పాండు, చెరుకుస్వామి,సత్తయ్య మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య, వేముల రాములు, మంగ శ్రీనివాస్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్‌ఆర్ భూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ మండలంలోని చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం, కుంట్లగూడెం, మందోళ్లగూడెం,నేలపట్ల గ్రామాల భూ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేను సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు కింద భూములు కోల్పోతున్నామని, అక్కడ ఉన్న మార్కెట్ రేటు కంటే ప్రభుత్వం ఇచ్చే పరిహారం చాలా తక్కువగా ఉంటుందని ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు ఫోన్ చేసి త్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు.వీలైనంతగా రైతులకు న్యాయం చేయడానికే పాటు పడాలన్నారు..నేను రైతు పక్షపాతినని రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి వెనకాడనని చెబుతూనే సాధ్యమైనంతగా ప్రభుత్వంతో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, బండారునర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బోధిధర్మ యోగ అండ్ హెల్త్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రిఉత్సవాలలో భాగంగా సోమవారం నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక రథంపై ప్రతిష్ఠచేసి కోలాటాల భజన వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్ శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ వీడం రామనాథం ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్ సహాయ కార్యదర్శి కేమా విష్ణుమూర్తి కోశాధికారి కొండమడుగు మల్లేష్, కార్యనిర్వాహక కార్యదర్శి తెలివేరు బాలనర్సింహ, సహెూషాధికారి కడవేరు చంద్రశేఖర్ ,ప్రచార కార్యదర్శి దోరణాల రత్నం, కొయ్యడ లింగస్వామి, సభ్యులు సిరిమలపరమేష్, వీడంవిష్ణు, దోర్నాల బాలరాజుతో పాటు సభ్యులు కృష్ణ ,రాజు, బాలాజీ, యాదగిరి పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్‌గా నూతనంగా నియమితులైన గోపిశెట్టి నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జైప్రకాష్‌లను టీపీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గోదాస్ పృథ్వీరాజ్, రామన్నపేట మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రెహాన్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు రుణమాఫీ చేయాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతులకు మూడు విడుతలలో వచ్చిన రుణమాఫీ డబ్బులను ఇంతవరకు రైతులకు చెల్లించడం లేదని ఆరోపిస్తూ బీజేపీ మండల శాఖ, కిషన్ మోర్చ ఆధ్వర్యంలో చందుపట్ల సొసైటీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు చిర్క సురేష్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి మండలంలోని చందుపట్ల సొసైటీ పరిధిలో ఎనిమిది గ్రామాలకు సంబంధించిన రుణమాఫీ మూడు విడుతలుగా వచ్చినా ఏ ఒక్క రైతుకు ఇంతవరకు చెల్లించ లేదన్నారు.ఎస్‌బీఐబ్యాంకు పేరుచెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం బ్యాంకు చైర్మెన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్‌రెడ్డి, వల్దాసు రాజు, కాలభైరవ, మాణిక్యంరెడ్డి, మాటరి అనిల్, భాస్కర్, కృష్ణ, కర్నాకర్, సాయి, గోవర్ధన్, అశోక్, శివ, సొసైటీ రైతులు పాల్గొన్నారు.



'భక్తితో క్రమశిక్షణ పెంపొందింపు'

నవతెలంగాణ-రామన్నపేట

భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన బలపడడం వల్ల జీవితంలో క్రమశిక్షణ పెంపొందించబడుతుందని మాజీ వైస్ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని భోగారం గ్రామంలో మహాత్మాగాంధీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో గణపతి విగ్రహదాతగా వ్యవహరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రత్యేకపూజలు జరిగేలా నిర్వాహకులు ఎప్పటికప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కూనూరు శ్రీకాంత్, కునూరురాంబాబు, కడారిలక్ష్మణ్, బంజార నరేష్, రాపోలు లక్ష్మీనారాయణ పంతులు, రాపోలు శ్రీశైలం, రమేష్,భిక్షపతి పాల్గొన్నారు.

ఓగ్గు శ్రీశైలంకు పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం సోమవారం, ఇటీవల వర్షాల కారణంగా ఓగ్గు శ్రీశైలం ఇండ్లు సగం కూలి పోయింది.కాగా శ్రీశైలంను మాజీ ఎంపీటీసీ కర్రె విజయవీరయ్య పరామర్శించారు. తహసీల్దార్‌వెంకటేశ్వర్లుతో మాట్లాడారు. నష్టానికి ప్రభుత్వ సహాయం ఇవ్వాలని కోరారు.వారి వెంట పెదోళ్ళ ఐలయ్య, ఒగ్గు శీను, మంగ సిద్ధిరాజ్, నిమ్మల శంకర్ తదితరులు ఉన్నారు.



ప్రజావాణి బుధవారానికి వాయిదా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంగళవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య సోమవారం తెలిపారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థికసంఘం సమావేశాలు జరుగుతున్నందున సెప్టెంబర్ 10వ తేదీన మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం సెప్టెంబర్ 11వ తేదీ బుధవారానికి వాయిదా వేసినట్లు తెలిపారు.అర్జీదారులందరూ ఈ మార్పును గమనించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ల అభివృద్ధి కొరకు నిధులు కేటా యించాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ 16 వ ఫైనాన్స్ కమిషన్ కమిటీని కోరారు. తెలంగాణ రాష్ట్ర జ్యోతిబాఫూలే ప్రజా భవన్ లో భారత ప్రభుత్వ 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ అరవింద్ పానగర్న్ సమక్షంలో 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశం సోమవారం నిర్వహించారు. 13వ ఫైనాన్స్ తీర్మానం ప్రకారం గ్రామపంచాయతీలకు 50శాతం మండల పరిషత్‌లకు, 30 శాతం జిల్లా పరిషత్‌కు నిధులు కేటాయించాలని కోరారు.బీఆర్‌జీఎస్ నిధులు కూడా కేటాయించాలని,మ్యాచింగ్ గ్రాంట్ నిధులు రెన్యువల్ చేయాలనికోరారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా అభివృద్ధి పనులకు కేటాయించే నిధులకు 5 లక్షల వరకు కేటాయించే పనులకు జీఎస్టీని 18 శాతం నుండి జీరో శాతానికి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 16వ ఫైనాన్షియల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మన వార్డుకు మనచైర్మెన్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మెన్ ప్రతిరోజు ఉదయం 6:00 నుండి 8 గంటల వరకు పట్టణ ంలోని అ వార్డుల పర్యటన ఉంటు ందని సోమవారం 17వ వార్డు నందు పర్యటించిన మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వార్డులలో ఉన్న సమస్యలను పురపాలక సంఘానికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పూర్తికి హామీలు కాదు.. నిధులు కావాలి

నవతెలంగాణ-మోత్కూర్

బునాదిగాని కాల్వ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిందని, హామీలు కాదు, నిధులు ఇచ్చి, కాల్వ పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. సోమవారం పాలడుగులో నిర్వహించిన ఆ పార్టీ శాఖా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 10,11వతేదీల్లో పార్టీ ఆధ్వర్యంలో జరిగే బైక్‌ర్యాలీయాత్రకు వినతిపత్రం అందజేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరనారి ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

సెప్టెంబర్ 10 వ తేదిన మంగళవారం నాడు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఉదయం 10:45 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వర్ధంతి కార్యక్రమం జరుపబడుతుందని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి బీసీ కుల సంఘం నాయకులు, ప్రజలు, అధికారులు, అనధికారులు హాజరుకావాలని కోరారు.

భువనగిరి మండలకన్వీనర్‌గా ఏదునూరు మల్లేశం ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి, ప్రక్షాళన చేపట్టి గోదావరి, కృష్ణా జలాలను ప్రత్యామ్నాయంగా అందించాలని భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సదస్సులో మూసీ ప్రక్షాళన - గోదావరి, కృష్ణా జలాల సాధన వేదిక భువనగిరి మండల కన్వీనర్‌గా ఏదునూరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జిల్లా కో- కన్వీనర్ దయ్యాల నర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంతో పాటు పది గ్రామాలకు మూసీ జలాలు అందించాలని కోరుతూ ఆనాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భునాదిగాని కాల్వ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కాలువను సాధించామని తెలిపారు.బునాదిగాని కాల్వ పూర్తి కోసం, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాల కోసం 11 తేదీన ఎర్రంబెల్లి నుండి నమాత్ పల్లి, నందనం, అనాజిపురం మీదుగా బీబీనగర్ మండల కేంద్రంలో నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తున్న మోటార్ సైకిల్‌యాత్రను అనంతరం జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను రైతులు, కూలీలు, వృత్తి దారులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కమిటీలో కో- కన్వీనర్లుగా గునుగుంట్ల శ్రీనివాస్, బొల్లెపల్లి కుమార్, జిట్టా అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి, గుండెనబోయిన దానయ్య, కమిటీ సభ్యులుగా ఏదునూరి వెంకటేష్, కడారి కృష్ణ, గంగనబోయిన పాండు, బొల్లేపల్లి పరమేష్, తోటకూరి మల్లేష్, ముత్యం ప్రకాష్, ఎల్లాంల ఐలయ్య, కొల్లూరు సిద్ధిరాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రాసాల శ్రీశైలం, హైతరాజు కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమాజం కోసం పరితపించిన కాళోజీ

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్‌ఖానం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజా కవి కాళోజీ సమాజం కోసమే ఎంతో పరితపించాడని, అయన ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ ప్రజల గొడవను తన గొడవగా మార్చుకొని పాలకులకు, పెత్తందారులకు వినిపించేలా నా గొడవ పేరుతో కవిత్వంతో వనికించాడని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. సోమవారం ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళోజీ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రముఖ సాహితీవేత్తకు కాళోజీ పురస్కారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం డాక్టర్ నలిమెల భాస్కర్‌కు ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య మాట్లాడుతూ బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలని పరితపించిన వ్యక్తి కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డా. లక్ష్మీ నీలిమ, డా.జెసి బాబు, డా. జి.సునీత, ఎం.అనిత, డా. రత్న మంజుల, డా.సి హెచ్ వెంకట్‌గౌడ్, డి.కిషన్, డా. పి.బ్రహ్మం, డా. ఎం.రవీందర్, డా.రాచమళ్ళ శ్రీనివాస్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



కాళోజీ నారాయణరావు చిత్రపటాన్ని గీసిన విద్యార్థినులు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న లక్ష్మీ భవానీ, నిఖితలు కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని గీసి పలువురిని అబ్బురపరిచారు. నారాయణరావు చిత్రపటాన్ని గీసిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం నారాయణరావు చేసిన సేవలు, రచనలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెఆర్. మాధవరెడ్డి, బండి అనిల్ కుమార్‌రెడ్డి, అరుణ, పురుషోత్తమచారి, విజయారెడ్డి, దేవేందర్, మహేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దోబీఘాట్ వద్ద అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామన్నపేట మండలకేంద్రంలో రజక సంఘానికి దోబీఘాట్ చాకలికుంట నందు అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ హనుమంత్ కే.జెండగేకి రజకసంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్ మాట్లాడారు.రామన్నపేట గ్రామంలో రజక సహకార సంఘనికి చెందిన సర్వేనెంబర్ 698 ఏ 2-05 గుంటల భూమిని దోబీఘాట్ కొరకు రజక సంఘానికి ప్రభుత్వం కేటాయి ంచిందన్నారు.ఆభూమిలో గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా లవణం చంద్రశేఖర్, పచ్చ సుశీల, దండ్ల సమ్మయ్య, కుంకు శీను, కుంకు శీను రమణయ్య, శివరాత్రి మోహన్‌తో పాటు మరికొంతమంది దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. అక్రమనిర్మాణాలను కూల్చడంతోపాటు నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో రజక సహకారసంఘం అధ్యక్షుడు అక్కనపల్లి లింగయ్య, దామర నర్సింహ, మండ మల్లేశం, దాగునూరి బాలరాజు, నామవండి అంజయ్య, తునికిశివకుమార్,దావులూరి నరేష్, కల్లూరి నర్సింహ, దామర అంజయ్య, సభ్యులు పాల్గొన్నారు.



హరిబాబు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ 11వ వార్డులోని కాసులబాద హరిబాబు దశదినకర్మలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొని కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించారు.తక్షణసాయంగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్ ,పత్తి వెంకటేష్, జుకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, ఎండీ గోరె, ఎండీ అస్సు, సుదర్శన్, కాసులబాద శివ,శ్రావణి, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ నకిరేకల్ మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. సోమవారం వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ రీజియన్ చైర్మెన్ దేవరశెట్టి సత్యనారాయణ, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రధాన కార్యదర్శి వీరవల్లి రఘునాథ్, సభ్యులు శ్రీకాకుళ వెంకన్న, మీలా సత్యనారాయణ, తొనుపునూరి రాంబాబు, కోటగిరి శ్రీనివాస్, బ్రహ్మదేవర రామ్మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా నరసింహుని నిత్యకల్యాణం



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నిత్య కళ్యాణం సోమవారం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు,చెన్నూరు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ నదిని ప్రక్షాళన చేసి, గోదావరి నీటితో అనుసంధానం చేయాలి

- మూసీ ప్రక్షాళన, గోదావరి, కృష్ణా జలాల సాధనవేదిక జిల్లా సలహాదారులు జహాంగీర్



నవతెలంగాణ-రామన్నపేట

పూర్తిగా మురికిమయంగా మారిన మూసీనది నీటిని ప్రక్షాళన చేసి ఆ నదిలో గోదావరి జలాలను మళ్లించి చెరువులు కుంటలను నింపి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మూసీ ప్రక్షాళన, గోదావరి, కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా సలహాదారులు ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కేజే భవన్‌లో మూసీ ప్రక్షాళన గోదావరి జలాల సాధన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ విషపు కాలుష్య నీటికి ప్రత్యామ్నాయంగా రామన్నపేట మండలంలో ఆసీఫ్‌నహర్, దర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలద్వారా బస్వాపురం గోదావరి జలాలు అందించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని మూసీ డిమాండ్ చేశారు. అనంతగిరి కొండల్లో ప్రకృతిసిద్ధంగా పుట్టిన మూసీ హైదరాబాద్ మురికినీటితో పరివాహక ప్రాంతపు పరిశ్రమల విషరసాయనాలతో వచ్చిన నీటి నుండి పంటలు పండించడం, జంతువులు త్రాగటం మూలంగా భయంకరమైన రోగాలకు గురికావాల్సివస్తుందన్నారు. తినే ఆహారం పూర్తిగా విషపూరితమయి భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. క్యాన్సర్, కిడ్నీ సంబందిత వ్యాధుల బారిన పడి గ్రామాల్లో ప్రజలు చర్మవ్యాదులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ప్రజాసమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో ఆరోగ్య సర్వే నిర్వహించి, మూసీ నీటివిషపు ఘాడతను పరిశీలించి, మూసీ నీటిని ప్రక్షాళన చేసి ఆసీఫ్ నహర్ కాల్వ, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల ద్వారా జిల్లాలో ఉన్న బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని అందించి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. గోకారం, తుమ్మలగూడం చెరువులను మినీ రిజర్వాయర్లుగా నిర్మించి నీటిని అందించడానికి అవకాశం ఉందన్నారు. గోదావరి జలాల కోసం ప్రజలను గ్రామాల్లో చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూసీ ప్రక్షాళన-గోదావరి,కృష్ణా జలాల సాధన వేదిక జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, నాయకులు జల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కూరెళ్ళ నరసింహ చారి, గాదె నరేందర్, మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, రషీద్, మేడి గణేష్, గొరిగె సోములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- వరద ముప్పు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారులు సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వరద ముప్పు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి యుద్ధప్రాతి పదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కలెక్టర్ ప్రజవాణిలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వరదతో తెగిపోయిన కాలువ కట్టలు, చెరువులు, దెబ్బ తిన్న రోడ్లు, కరెంట్ స్తంబాలు, ట్రాన్సపార్మార్లకు మరమ్మతులు చేపట్టాలని అలాగే అధికారులు వరదతో మునిగిన పంట పొలాలు, మరణించిన పశువులపై, కూలిన ఇండ్లపై నివేదికలు అందించాలని తదుపరి ప్రభుత్వం ప్రజలకు నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు. సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ చేపించాలని అలాగే హాస్టల్స్‌కి, పాఠశాలలకి సంబంధించి నివేదికలు అందజేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. మహాత్మ జ్యోతి బాపూలే ప్రజాభవన్ నుండి వచ్చే రాష్ట్ర స్థాయి ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రేపటికి (బుధవారం) వాయిదా వేసినట్టు తెలిపారు. కలెక్టరేట్ సిబ్బంది అందరు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలన్నారు. జాతీయ స్థాయి లో అందించే 9 రకాల పంచాయతీ రాజ్ అవార్డులకు గ్రామ పంచాయతీ లు దరఖాస్తు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. నేటి ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 43 దరఖాస్తులు,జిల్లా సంక్షేమ అధికారికి 7 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి సంబందించి 6 దరఖాస్తులు, డి ఆర్ డి ఓ కి సంబంధించి 5 దరఖాస్తు లు, మొత్తం 84 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, డియంహెచ్ఓ కోటాచలం,సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వచ్చే దసరా లోపు జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు



- నల్లగొండ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదిక చర్యలు
- నల్లగొండ ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వచ్చే దసరా లోపు జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వనున్నట్టు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటైన నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భం గా నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్య క్షులుగా ఎన్నికైన పులి మామిడి మహేందర్ రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్ లతో పాటు ప్రెస్ క్లబ్ పాలక వర్గానికి,సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నుండి పూర్తి సహకారం జర్నలిస్టులకు ఉంటుందని, అలాగే సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టితో పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభు త్వానికివారధి లాగా పని చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన జర్న లిస్టులకు గత ప్రభుత్వంలో ఇళ్ళ స్థలాల కోరిక అందని ద్రాక్ష లాగే మిగిలిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభు త్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప కుండా అందుతాయన్నారు. దాదాపు ఒక ఏడాది లోనే అర్హులైన జర్నలి స్టులు అందరికీ ఇళ్ళ స్థలాలు, నిర్మా ణం కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటా యింపు, జర్నలిస్టులకు వేదిక గా ఉండే ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అర్హులైన జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేయాలని, ఆ జాబితా కూడా పూర్తి పారదర్శ కతతో చేయాలన్నారు. మున్సిప ల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారనికి మంచి వేదికను ఏర్పాటు చేయడం శుభ సూచికమన్నారు. అనంతరం ఈ సమావేశానికి హాజరైన జర్నలిస్టు లందరినీ గౌరవప్రదంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షు లు పులి మామిడి మహేం దర్, ప్రధాన కార్యదర్శి గాదె రమే ష్, ఐబీసీ అధినేత ఏచూరి భాస్కర్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి సాంబశివారెడ్డి,ఉపాధ్యక్షులు రవిశంకర్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, సల్వాది జానయ్య, సివిఆర్ ఇన్‌చార్జి బ్యూరో ఇన్‌చార్జి వెంకట్ రెడ్డి, వార్త ఇన్‌చార్జి వీరస్వామి, నవతెలంగాణ డెస్క్ఇన్‌చార్జి మేకల వరుణ, ప్రెస్ క్లబ్ కోశా ధికారి దండంపెల్లి రవికుమార్, క్రీడల కార్యదర్శి మధు, కంది బజ రంగ్ ప్రసాద్,స్థానిక కౌన్సిలర్ గణేష్, మల్లికార్జున్, ఎస్ కె సలీం, బత్తుల శ్రీనివాస్, గుండాల యాదగిరి, సోమచంద్రశేఖర్, కోటి, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు వెంకన్న, సాయి,ఖలీమ్, మధు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ప్రజావాణిపై కలెక్టర్ సూచనలు చేస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ఫిర్యాదులు పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పరిష్కారం అయ్యేవాటిని రాష్ట్రస్థాయికి పంపించాలని చెప్పారు. ఈవారం ఫిర్యాదులలో వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,డిఆర్ఓ రాజ్యలక్ష్మి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

దళిత వాడల్లో సీసీ రోడ్లకు మోక్షమెప్పుడో ?

- సీసీరోడ్ల నిర్మాణం చేసి మా ఇబ్బందులను తొలగించాలని కాలనీ వాసుల విజ్ఞప్తి



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని దళితవాడలో వృద్ధులు వికలాంగులు వర్షాలకు బయట కాలు పెటాలేని పరిస్థితి ఏర్పడు తుందని, వర్షపు నీరు బజార్లో చేరి బురదమయంగా మారడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వృద్ధులు వికలాంగులు కాలనీవాసులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు దళితవాడల్లో సమస్యల పట్ల వివరించిన ప్రయోజనం లేకుండా పోతుందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా పనులు మాత్రం కావడం లేదని బురదమయంగా ఉన్నచోట కనీసం కాస్తంత మట్టి కూడా పోయలేని లేని పరిస్థితి దళితవాడల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో చిన్న చిన్న వీధుల్లో కూడా సీసీరోడ్ల నిర్మాణాలు చేస్తున్నారు. కానీ మా దళిత వాడలో సీసీ రోడ్లనిర్మాణాలు చేయడం లేదని ఇకనైనా అధికారులు నాయకులు మేము పడుతున్న ఇబ్బందులను గుర్తించి సీసీరోడ్ల నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం : మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్

కాలనీవాసులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సీసీరోడ్లు నిర్మించి సమస్యను పరిష్కరిస్తాం.

అంగన్వాడీ కేంద్రం అభివృద్ధికి రూ.90వేల విరాళం



నవతెలంగాణ-పాలకీడు

మండల పరిధిలో గుడుగుంట్ల పాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2 అభివృద్ధికి స్థానికులు రూ.90 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. గోపు బాలకృష్ణ అనే స్థానికుడు తన అమ్మమ్మ ఎర్రెడ్ల కమలమ్మ జ్ఞాపకార్థం రూ.50 వేలను ఇవ్వగా, అదే గ్రామానికి చెందిన పుట్లూరు నాగిరెడ్డి రూ.50 వేలను, కిష్టిపాటి లింగారెడ్డి రూ.10 వేలను అంగన్వాడీ కేంద్రానికి అందించారు. ఈ పైకంతో కేంద్రానికి కావాల్సిన మౌలిక వసతులు, పిల్లలకు ఆట వస్తువులు తదితరాలు కొనుగోలు చేస్తామని అంగన్వాడీ టీచర్ కళమ్మ తెలిపారు. విరాళాల రూపంలో సేకరించి తమ గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలను అభివృద్ధి పరచడం పట్ల హర్ష వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సహాయం అందించిన దాతలు, అంగన్వాడి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివిస్ కంపెనీ నుండి ఆరెగూడెం గ్రామ రైతులను, ప్రజలను కాపాడాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దివిస్ కంపెనీ నుండి వెలువడే విషవాయువు, వ్యర్థ రసాయనాల నుండి ఆరెగూడెం గ్రామ రైతులను, ప్రజలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ దివిస్ కంపెనీ యాజమాన్యం చట్ట విరుద్ధంగా కంపెనీ ఆవరణలో వందల ఫీట్ల లోతు వందలాది బోర్లు వేసి కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలను బోర్లలోకి పంపడంతో వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్నారు. సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గత నెలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నీళ్లను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపుతున్నామని చెప్పి నేటికీ ఏం జరిగిందో తెలుపలేదన్నారు. ప్రయివేట్ ట్యాంకర్ల ద్వారా నీళ్లను కొనుగోలు చేసి పశువులకు తాపుతున్నారన్నారు. మహిళలకు, గేదెలకు గర్భం నిలుస్తలేదన్నారు. ఈ నీటితో స్నానం చేసిన మనుషులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. వేసిన పంటలు మాడి మసైపోతున్నాయన్నారు. ఎన్నిసార్లు బాధిత ప్రజలు దివిస్ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి యాజమాన్యం దురుసుగా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, ఏం చేసుకుంటారో చేసుకోండని దబాయిస్తుందన్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన మంత్రులు స్పందించి ఆరెగూడెం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, క్షేత్రస్థాయిలో ఆరెగూడెం గ్రామానికి వచ్చి కలెక్టర్ పరిశీలించాలని కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ నర్సింహులు,చీరిక సంజీవరెడ్డి, అలివేలు, నాయకులు గంగదేవి సైదులు, బబ్బూరి పోశెట్టి, మాయ కృష్ణ, రాగీరు కిష్టయ్య, మచ్చ భాస్కర్, పల్లె మధుకృష్ణ, యాట బాలరాజు, పల్లె శివ, ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, కస్తూరి శంకరయ్య, బోయ యాదయ్య, బోదాసు వెంకటేశం, హొటల్ మారయ్య, బందెల ఎల్లయ్యలు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అప్పటివరకు రూ.26వేల కనీస వేతనాలు ఇవ్వాలని, బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వీరికి మాత్రం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45, 46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలని,ఎన్ హెచ్ ఎం ను ప్రభుత్వ ఆరోగ్య శాఖగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,యూనియన్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ లు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్టర్ ను తొందరగా ప్రింట్ చేసి ఆశలకు అందించాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు టీ. పార్వతమ్మ, ఎన్. పూలమ్మ, చింత వజ్రమ్మ, సుజాత, ప్రేమలత వీరభద్రమ్మ అనురాధ, షమీమ్, గోపిక, శోభారాణి, సిహెచ్. జానకి తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోండి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలో 59 జీవోని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు విలువ గల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నల్గొండ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టీయుడబ్ల్యుజె -ఐజెయూ కమిటీ కోరింది. సోమవారం నల్గొండలో కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ఐజెయూ నాయకులు దోసపాటి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రామకృష్ణ నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కు వినతి పత్రం అందజేశారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి



- ఎమ్మెల్యే బిఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కష్టపడే చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 2024 విద్యా సంవత్సరం కు గానూ ప్రథమ సంవత్సరం బిటెక్ లో చేరిన విద్యార్థినుల ఆగమన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థినిలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల యొక్క భవిష్యత్తు కార్యకలాపాల గురించి, విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. డీసీసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థినులకు అందుబాటులో ఇంజనీరింగ్ వ్యవస్థ ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల చైర్మెన్ ఎండి మహమ్మద్ అలీ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, ఏజాస్, వైస్ ప్రిన్సిపల్ వాని , మగ్దూం, చావుస్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు తల్లిదండ్రులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా సాయుధ పోరాట ఉత్సవాలు



- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా వ్యాపితంగా సాయుధ పోరాట ఉత్సవాలను జరుగుతున్నట్లు సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మామిడి వెంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు సాయుధ పోరాట ఉత్సవాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు ఆనాడు నైజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా దేవులపల్లి వెంకటేశ్వరరావు భీమిరెడ్డి నరసింహారెడ్డి దొడ్డ నరసయ్య వంటి అనేకమంది పోరాటాల నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చారన్నారు వారి పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తిదాయ కమన్నారు హుజూర్నగర్ ప్రాంతం చింతలమ్మ గూడెం లో తొలి అమరుడు దొంతి రెడ్డి శంబిరెడ్డి మిర్యాల గోపయ్య దాసరి లింగన్న వంటి వారి పోరాటాలు మరువలేమన్నారు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల దాస్య విముక్తి కోసం నాటి పోరాటాలు జరిగాయి అన్నారు అనేకమంది ఈ పోరాటాలలో అమరమరణం చెందారన్నారు చింతలపాలెం అమరవీరుల స్తూపం నుండి జాత బయలుదేరి మొదటి రోజు హుజూర్నగర్ లో ముగుస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అమరారపు పున్నయ్య కొప్పోజు సూర్యనారాయణ గుండా రమేష్ జక్కుల రమేష్ కృష్ణ జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

'మతసామరస్యానికి ప్రతీక వినాయక చవితి'



నవతెలంగాణ-హుజూర్నగర్

మతసామరస్యానికి ప్రతీక వినాయక చవితి అని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, ఎస్సై ముత్తయ్య లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఈనెల 15 మరియు16వ తేదీలలో పట్టణంలో అతి పెద్ద పండుగ అయిన ముత్యాలమ్మ జాతరను జరుపుకోవాలని ముత్యాలమ్మ కమిటీ వారు నిర్ణయించినట్లు తెలిపారు పట్టణంలోని వినాయక విగ్రహాలను ఐదవ రోజు నుండే నిమజ్జనం జనం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ కార్యదర్శి ఇంద్రారెడ్డి గౌరవ అధ్యక్షులు దొంతి రెడ్డి సంజీవరెడ్డి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో పాత ఏజెన్సీనే కొనసాగించాలి



నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న పాత ఏజెన్సీ నే యధావిధిగా కొనసాగించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ, తిప్పర్తి మండల కన్వీనర్ భీమ గాని గణేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి మోడల్ స్కూల్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు కార్మికులు అనేక వడి దుడుకులను ఎదుర్కొని బిల్లులు సకాలంలో వచ్చిన రాకున్నా అప్పులు తెచ్చిపెట్టి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందిస్తూ వచ్చారని అన్నారు. కానీ మోడల్ స్కూల్ లో వంట వండటానికి ఎలాంటి వంట షెడ్లు లేకపోవడంతో ఆరుబయట వంట చేయడం వల్ల గాలికి మంట సరిగా తగలక కొన్ని సందర్భాలలో వంట పలుకులుగాను మరికొన్ని సందర్భాల్లో మెత్తగాను అవుతుందని పేర్కొన్నారు. కార్మికులు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరహరికి కి చెప్పినందుకు నన్నే ప్రశ్నిస్తారా అని కక్షగట్టి మిమ్ములను ఎలాగైనా తొలగిస్తానని అనేకమార్లు బెదిరిస్తూ సమాచారం లేకుండా ఈ నెల ఒకటో తేదీన వంట చేయకుండా ఆపేశారని వివరించారు. వెంటనే సదరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరహరి పై చర్య తీసుకొని కార్మికులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పోలగాని పద్మ, పల్లె సైదమ్మ, దారమళ్ళ స్వప్న, చెడుపల్లి కౌసల్య, గౌతమి, వంగూరి ఇంద్ర, పల్లె లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కల్వకుంట్ల గ్రామ శాఖ కార్యదర్శిగా పగిళ్ల మధు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కల్వకుంట్ల సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా పగిళ్ల మధు , సహాయ కార్యదర్శిగా ముందు చిన్న నరసింహ ను ఆదివారం ఆ గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) 17వ గ్రామ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయక కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , గ్రామ శాఖ నాయకులు నారబోయిన నరసింహ ,పగిళ్ల మధు, బొందు చిన్న నరసింహ ,బొందు అంజయ్య, అయితగోని యాదయ్య, పగిళ్ల యాదయ్య, కట్ట మారయ్య, పుల్కారం అంజయ్య, జిల్లపల్లి యాదయ్య పగిళ్ల వెంకన్న, కట్ట ఆంజనేయులు, బొందు సుందరయ్య, చేకూరి బిక్షం, కుక్కల బాలస్వామి, సింగపంగా లింగస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల



ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనునాయక్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులకు సూచించారు. సోమవారం మద్దిరాల పోలీస్‌ల ఆధ్వర్యంలో శాంతిసంఘ సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలను వివరించారు. నిమజ్జనం రోజు అందరూ వారి వారి స్థానిక చెరువులలోనే నిమజ్జనం చేసుకోవాలని అన్నారు. మద్యపానానికి దూరంగా ఉంటూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని అందరూ కూడా సామరస్యంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.

రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సిపిఎం చండూరు మున్సిపల్ శాఖ, బోడంగి పర్తి ఆ పార్టీ గ్రామ శాఖల 6వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయనమాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందన్నారు. రెండు సంవత్సరాల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, రైతుల మీద అక్రమ కేసులు పెట్టడం తప్ప రైతుల యొక్క సమస్యలు పరిశీలించడంలో మోడీ విఫలమయ్యారని అన్నారు, కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు, ఉపాధి హామీ చట్టానికి సంబంధించి గతంలో కంటే ఈసారి బడ్జెట్లో 19వేల కోట్లు తగ్గించారని కూలీల పట్ల కూడా మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అనంతరం నూతన చండూరు మున్సిపల్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన



కార్యదర్శిగా చిట్టిమల్ల లింగయ్య, బోడంగపర్తి నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా గౌసియా బేగం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 5మంది తో పాటుకమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ గౌడ్,సిపిఎం మండల నాయకురాలుగౌసియా బేగం, రవి, అంజయ్య పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వాగును ఆక్రమించుకున్న వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వాగును అక్రమంగా కబ్జా చేసి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కి మోతే మండల పరిధిలోని వెనే తండాకి చెందిన కొంతమంది రైతులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వంశపారంపర్యంగా ఉన్న ప్రభుత్వ వాగు మోతే మండలం సిరికొండ రెవెన్యూ శివారు సర్వే నంబరు 768, 769లలో ఉన్న నల్లెన వాగును తమ గ్రామానికి చెందిన తేజావత్ జానమ్మ, భర్త తారా సింగ్‌లు కలిసి ప్రభుత్వ నల్లెన వాగును ఆక్రమించుకొని అటువైపు రైతులను, పశువులను అటువైపుగా పోనివ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ గ్రామంలో ఉన్నటువంటి వాగును గ్రామానికి చెందిన జానకమ్మ తన రాజకీయ అండతో నల్లెన వాగును ఆక్రమించుకోవడం వలన తమ వ్యవసాయ భూములకు వెళ్ళలేకపోతున్నామని ఆరోపించారు. ఈ విషయమై మోతే పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయంలో, నీటిపారుదల శాఖ అధికారి డిఈ లకు ఫిర్యాదు



చేసినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిని అందజేసిన వారిలో నాగేష్, గాంధీ, బాలాజీ, వీరన్న తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు పరిహారం అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భారీ వర్షాల కారణంగా సూర్యాపేట పట్టణంలోని సుందరయ్య నగర్‌లో పేదల ఇండ్లలోకి వరద నీరు చేరి, ఇండ్లు కూలిపోయి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం పరిహారమిచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపిలు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలోని సుందరయ్య నగర్‌లో రోజు కూలికి వెళ్లి పూట గడుపుకునే పేదలకు వర్షాల మూలంగా ఇండ్ల ల్లోకి నీళ్ల చేరి బియ్యము, నిత్యావసర సరుకులు, వంట సామాన్లు మరియు ఇతర సామాగ్రి తడిసి ముద్దయి పనికిరాకుండా పోయాయని అన్నారు. కొన్ని ఇండ్లు వరద తాకిడికి తట్టుకోలేక కూలిపోయి నిలువ నీడ లేకుండా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వర్షాల మూలంగా నష్టపోయిన పేదలకు మూడు నెలల వరకు నిత్యవసర సరుకులు



సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు నష్టపోయిన వారికి ఇంటి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం మూలంగా నీరు నిలువ ఉండి ప్రజలకు అంటూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న బాధితులు మంద నాగయ్య మంద ఉపేందర్, చక్రాభి, రేణుక, వెంకటమ్మ ,తాడూరి సోమనమ్మగురవ మ్మకృష్ణయ్య పాల్గొన్నారు.

త్వరలోనే జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

త్వరలోనే జిల్లాల్లోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇప్పించే ప్రయత్నం చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఆవరణలో జరిగిన జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి భూమి పట్టాలు అందజేశారని పేర్కొన్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై దృష్టి పెడుతున్నారని, ఈ మేరకు ఇప్పటికే నల్గొండ జర్నలిస్టులకు ప్లాట్ల అంశాన్ని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి




దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కి కూడా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ విధి విధానాలు రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. గతంలో 59 జీవో అడ్డుపెట్టుకొని తప్పుడు నివాస పత్రాలు, నకిలీ బిల్లులు పెట్టి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. విషయంపై స్పందించిన వారు రెండు రోజులలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూర్య బ్యూరో దోసపాటి సత్యనారాయణ, ఐ న్యూస్ కిరణ్ రెడ్డి, టీవీ5 అశోక్ రెడ్డి, 10టీవీ చంద్రశేఖర్ రెడ్డి, సివిఆర్ రాము, మాధురి యాదగిరి, పంచలింగం, గోలి విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, జుబేర్ హైమద్, అతిక్ హైమత్, అంజత్ ఖాన్, దోటి శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కెమెరామెన్స్ శంకర్, వెంకట్ చిలుముల నరేందర్, సూర్య స్టాఫ్ ఫోటోగ్రాఫర్, ఎస్ఎండిఏ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, వెనమల రమేష్ బాబు, అశోక్ నరసింహ స్వామి, జాజాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

12 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువ నుండి వరద ప్రవాహం తగు ముఖం పట్టడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 12 క్రష్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 95,064 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.సోమవారం ఉదయం 24 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల మధ్యాహ్నం ఎగువనుండి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో క్రమంగా క్రష్ట్ గేట్లను తగ్గించుకుంటు 12 గేట్ల ద్వారా ఎన్ఎస్పీ అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి 1,37,110 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి చేరుతుంది. దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.30 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 306.9878 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం



ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,907 క్యూ సెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8529 క్యూ సెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 2210 క్యూ సెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 1,37,110 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఇప్పటికీ పూర్తికాని 'రైతు భరోసా' విధివిధానాలు

- అప్పులు చేస్తున్న అన్నదాతలు
- మండలంలో 40వేల ఎకరాల్లో వానాకాలం సాగు

నవతెలంగాణ-మాడుగులపల్లి



వానాకాలం సీజన్ ముగింపునకు వస్తున్నా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించలేదు.గత ప్రభుత్వం రైతుబంధు పేరిట రెండు సీజన్లకు ఒక్కో ఎకరానికి రూ.ఐదు వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరానికి సీజన్‌కు రూ.7500 చొప్పున అందజేస్తామని ప్రకటించింది.మంత్రి వర్గ ఉపసంఘం కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక సదస్సులు నిర్వహించింది. వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించింది.కానీ నేటికీ హామీ మాత్రం నెరవేర్చకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో వానాకాలం సాగు కింద 40వేల ఎకరాల్లో రైతులు వరి, పత్తి పంటలు సాగు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 9నెలలు కావొస్తున్నా ఇంతవరకు రైతులకిచ్చిన హామీ రైతుభరోసా పథకాన్ని అమలు చేయలేదు. ప్రభుత్వం అందించే పెట్టొబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. త్వరితగతిన పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

విడుదల కాని విధివిధానాలు

వర్షాకాలం సీజన్ ప్రారంభమై దాదాపు మూడు నెలలు పూర్తయినా రైతుభరోసా పేరిట అందించే పెట్టుబడి సాయం పథకానికి సంబంధించి ప్రభుత్వం పూర్తి విధివిధానాలు ప్రకటించలేదు.మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినా పథకం అమలు ముందుకు సాగడం లేదు.ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి ఎకరానికి రూ.5 వేలు ఇస్తారా లేక రూ.7500 ఇస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రైతు భరోసాకు కటాఫ్ నిర్ణయిస్తే పరిస్థితి ఏంటనే ఆందోళన సైతం రైతుల్లో ఉంది.కటాఫ్ పెడితే ఎన్ని ఎకరాల వరకు ఉంటుందనే విషయం కూడా తెలియాల్సి ఉంది. అర్హుల వివరాలపై స్పష్టత లేకపోవడంతో రైతుభరోసా పథకం అమలుపై సందిగ్ధం నెలకొంది.ప్రభుత్వం అర్హులను గుర్తించి రైతుభరోసా పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి కోసం అప్పులు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్



రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీని అమలు చేయాలి. మండలంలో మొత్తం పదిహేడు వేయిల పదకొండు మంది రైతులు ఉండగా దా దాపు 32వేల ఎకరాల్లో వరి పంటను,8,800 ఎకరాల్లో పత్తి పంటలు సాగు చేస్తున్నట్లు అంచనా.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది.వివిధ కారణాలతో చాలామందికి ఈ రుణమాఫీ వర్తించలేదు.వీటితో పాటు రూ.2 లక్షలకు పైగా రుణాలు తీసుకున్న రైతులకు సైతం మాఫీ లబ్ది చేకూరలేదు.రుణాలు మాఫీ కాని రైతులకు బ్యాంకులు తిరిగి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా రైతులకు రుణాలు దక్కక పెట్టుబడి సాయం అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు.వడ్డీ చెల్లిస్తూ అప్పులు తీసుకుని పంటల సాగు ప్రారంభించారు.వెంటనే రైతు భరోసా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలి.

ఆదేశాలు రాలేదు

మండల వ్యవసాయ అధికారి శివరామ్ కుమార్



ప్రభుత్వం పెట్టుబడిసాయం కింద అందించే రైతుభరోసా పథకానికి సంబంధించి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వ ఇంకా ఎలాంటి ప్రకటన కూడా లేదు. ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మేరకు కార్యాచరణ ప్రారంభిస్తాం.

కృష్ణారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుకృష్ణారెడ్డి సోమవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, మారగొని ఆంజనేయులు, నాయకులు ఉన్నారు.

మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ని టీపీసీసీ అధ్యక్షునిగా నియమించడం పట్ల కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్‌గౌస్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం టీపీసీసీ నిర్ణయం సామాజిక వర్గానికి కేటాయించడం హర్షణీయమన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన ఆర్జీలను ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్క రించాలని కలెక్టర్ హనుమంత్ కే జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 51 ఆర్జీలను స్వీకరించారు. అర్జీలలో రెవెన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, ఎంప్లాయిమెంట్ 2, అటవీ శాఖ 2, పంచాయతీరాజ్ 2, రోడ్లు భవనాలు, నీటిపారుదల, పోలీస్, గృహ నిర్మాణ, లీడ్‌బ్యాంక్, జిల్లా పరిషత్, ఎక్సైజ్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'రేపు బైక్ ర్యాలీని విజయవంతం చేయండి'

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి బస్‌డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11న బస్ డిపో సాధన కోసం తలపెట్టిన బైకు ర్యాలీని జయప్రదం చేయాలని బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పిలు పునిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుమలగిరి బస్టాండ్ నుండి ఎక్స్ రోడ్ మీదుగా ఎ మ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉంటుందని పేర్కొన్నారు. ఇది ఏ ఒక్కరి ప్రయోజనాల కోసం జరిగేది కాదదని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలందరి కోసం బస్ డిపో ఏర్పాటు అయితే తిరుమలగిరి మండలం అన్ని విధాల అభివృద్ధి అవుతుందని ఆకాంక్షతో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మిత్రు లందరు సకాలంలో హాజరై ఈ బైక్ ర్యాలీని విజయవంతం చే యాలని కోరారు.

ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభానికి మోక్షమెప్పుడో..?

● 2021లో రేకుల షెడ్డులో ప్లాంట్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో ప్రజల సౌకర్యార్థం 2021 సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాస్పత్రుల పునరుద్ధరణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పునరుద్ధరణ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆక్సిజన్ ప్లాంట్‌కు నిధులు మంజూరు చేశారు. అప్పటి అప్పటి ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్లాంటు పనులను ప్రారంభించారు. మెగా కృష్ణారెడ్డి కంపెనీ ఈ పనులకు కాంట్రాక్టు తీసుకుంది. ఆక్సిజన్ ప్లాంట్ కొరకు ఒక రేకుల షెడ్డు తయారు చేసి ఏర్పాట్లు చేసినప్పటికీ నేటి వరకు ప్రారంభనికి మాత్రం నోచుకోలేదు. ఏర్పాటు చేశారు గానీ పవర్ సప్లై ఏర్పాటుకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యుత్ ఏర్పాటుకు చొరవ చూపలేనట్టే కనబడుతుంది.ఆక్సిజన్ ప్లాంట్ నిర్వహణ కొరకు విద్యుత్ వినియోగించాల్సి ఉంటుంది.విద్యుత్ వినియోగం కొరకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆక్సిజన్ ఉత్పత్తి చేయడానికి ఎంత విద్యుత్ వినియోగం చేయాల్సి ఉంటుందనేది విద్యుత్ అధికారులు తెల్పాల్సి ఉందని వైద్యాధికారులు తెలియజేస్తున్నారు.విద్యుత్ ఎంత మేరకు అవసరం అనే అంశంపై ఆ శాఖ అధికారులు కొటేషన్ పంపించినట్లయితే ఆస్పత్రి నుండి వైద్య విధాన పరిషత్ కు వివరాలు పంపడం జరుగుతుందని అంటున్నారు.



విద్యుత్ వినియోగంపై కొటేషన్ పంపించాల్సి ఉంది
ఆలేరు ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్నరాథోడ్



ఆలేరు ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగుల సౌకర్యం ఆక్సిజన్‌ప్లాంట్ ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్‌సౌకర్యం లేదు.దీంతో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభానికి నోచుకోలేదు.విద్యుత్ వినియోగంపై ఆ శాఖ అధికారులు కొటేషన్ పంపించాల్సి ఉంది.ఇటీవల విద్యుత్ డివిజనల్ అధికారి (ఏడీ) సూర్యానాయక్ ఆస్పత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలం పరిశీలించారు.విద్యుత్ వినియోగంపై కొటేషన్ పంపినట్లయితే రాష్ట్ర వైద్య విధాన పరిషత్‌కు దాని ప్రతులను పంపుతాం.

కాట్రగడ్డ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును సాధించిన చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన ట్రాఫిక్ ఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌ను సోమవారం పట్టణకేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పోలీస్‌గా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో రివార్డులు పొందిన శ్రీనివాస్ ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మండలోజు సుభాశ్‌చారి, ముత్యాల హనుమంతరెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, ముటుకులోజు ప్రభాకరచారి, వనం రాజు, దాడి సురేందర్‌రెడ్డి, భూపాల్‌చారి, నర్సింహారెడ్డి, కృష్ణ, నాగభూషణచారి, దాసోజు సంపూర్ణచారి, నల్ల పర్వతాలుయాదవ్, బత్తుల శంకర్, కొయ్యడ వెంకన్నగౌడ్, సుంచు రాజు, ముద్దం సత్తయ్య, కొర్పూరి గోపాల్, రాజేందర్‌రెడ్డి, నిర్మల, నీరజ, లక్ష్మణ్, రామనర్సమ్మ, పద్మ, హేమలత, మహేశ్వరి, పారిజాత పాల్గొన్నారు.



పాకాల క్రిస్టఫర్‌కు నేషనల్ అవార్డుతో జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ సత్కారం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కుర్రారం గ్రామంకు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పాకాల క్రిస్టఫర్‌ను జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ అవార్డు ప్రకటించి సత్కరించారు. సోమవారం వివరాలు తెలుపుచూ రవీంద్రభారతిలో గురుపూజోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136 జయంతి సందర్భంగా ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డ్స్ సెర్మోనిని 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులు అనేకమందికి జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. కుర్రారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వృత్తిలో అనేక సేవలందించిన పాకాల క్రిష్టఫర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ప్రముఖ సినీనటుడు సుమన్, అలనాటి హీరోయిన్ పూర్ణిమ,జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విఆర్ శ్రీనివాస్ రాజు, జీపీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటిసుధాకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యాంకర్ కాచే కృష్ణవేణి తదితరులు ఉన్నారు.అవార్డు అందుకున్న పాకాల క్రిస్టఫర్‌ను రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు.



బోర్ వేయించి, మోటర్ ఫిట్టింగ్ చేయించిన వెల్లంకి మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-రామన్నపేట

రానున్న వేసవిలో మంచినీటి కొరత ఉండకూడదని ప్రజలు ఇబ్బంది పడకూడదని భావించి మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి ఇటీవల బోర్ వేయించి సోమవారం విద్యుత్ మోటార్ బిగించి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశిక కొండల్‌రెడ్డి, మిర్యాల శంకరయ్య, రావిటి రమేష్, వనం వెంకటేష్, కర్రె వెంకులు, తాటి భిక్షపతి, సాగర్ల సాయి, గుద్దేటి శశాంక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాలెం స్వామి, జినుక లింగయ్య , అవనగంటి మహేష్ పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘ భవనంలో పూజలందుకుంటున్న గణనాథుడు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథునికి సోమవారం ఉప్పల రమేష్ దంపతులు పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గుండాల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ 2006 – 07 (ఎస్సెస్సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సత్యనారాయణ కుటుంబానికి, పిల్లల విద్యాభ్యాసం కొరకు రూ.45,600 ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో వారి పిల్లల చదువుల కొరకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నెబోయిన లింగస్వామి, కోట పరమేష్, అంకిరెడ్డి ఉపేందర్, పోలగోని జాని, మిరియాల చంద్రమౌళి, వేముల స్వామి, సుధాకర్,తేళ్ల మధు, గూడపూరి రాజు, పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు అనిల్‌యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్‌యాదవ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా ఆయన్ను పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్యయాదవ్, బీమల కొండూరు గ్రామశాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం భువనగిరి మండలంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని మన్నెవారిపంపు గ్రామానికి చెందిన గంగాదేవి గోపమ్మ (62) పని నిమిత్తం భువనగిరికి వెళ్లేందుకు మన్నెవారిపంపు గ్రామ బస్ స్టేజీవద్దకు రాగా , అదే సమయంలో రోడ్డు అవతలికి దాటుతుండగా తుర్కపల్లి వైపు నుంచి భువనగిరికి వెళ్తున్న ద్విచక్ర వాహనం టీఎస్ 30 ఎఫ్ 8455 బలంగా గోపమ్మను ఢీకొట్టింది.ఈ క్రమంలో తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది వెంటనే స్థానికుల సహాయంతో ఏరియా దవాఖాన తరలించగా పరిశీలించిన డాక్టర్ అప్పటికి గోపమ్మ మృతి చెందిందిమృతురాలి కుమారుడు గంగాదేవి వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక మండపాల వద్ద పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుని మండపం వద్ద నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం యువకులు, మహిళలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాల మదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సంతోశ్‌కుమార్, గణేశ్, నాగరాజు, శివవర్ధన్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

యంగ్‌స్టార్ యూత్ సభ్యులకు మైక్ సెట్ అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

సుశ్రీత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ సభ్యులు డాక్టర్ కోక భిక్షం, సోమవారం యంగ్ స్టార్ యూత్ సభ్యులకు రూ.40,000 విలువ గల మైక్‌సెట్‌ను అందజేశారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య,సీహెచ్.చంద్రయ్య, .ఎండి నూర్‌మహ్మద్, ఎండి.జహంగీర్, సాధుల వెంకటయ్య,దయ్యాల సోమయ్య, కమిటీ సభ్యులు సాదుల మచ్చగిరి,నిమ్మల గణేష్, ఎండి అశ్వక్, సీహెచ్.నరేష్, డాక్టర్ అర్జున్,వి.వెంకన్న జె.రాజు, సిహెచ్ నరేష్, ఎం.వంశీరెడ్డి పాల్గొన్నారు.

కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరం

నవతెలంగాణ-మోత్కూర్

కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్య గిరి అన్నారు.సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మోత్కూరు శాఖా గ్రంథాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాళోజీ అభిమానులు బయ్యని రాజు, గ్రంథాలయ ఇన్‌చార్జి చిలకమర్రి బాబుచారి, కోమటి జనార్దన్, దండ్ల కల్యాణ్, జంగనర్సయ్య, దొంతోజు శ్రీనివాస్, రమేష్,యూసుఫ్,గౌస్, శ్రీను,నరేష్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : తెలంగాణ ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కె.జెండగే కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆలేరులో..

బొమ్మలరామారం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజా త్రివిక్రమ్ కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ, మాలని, ఏఈఈ చక్రధర్, పర్యవేక్షలు జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :ప్రజా కవి,పద్మ విభూషణ్, కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

బీఎన్ తిమ్మాపురం గ్రామంలో గీత కార్మికులకు ట్రాఫిక్ టెస్ట్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో కల్లుగీత కార్మికులకు ఎక్సైజ్ సీఐ నరేందర్ ఆధ్వర్యంలో 50 మంది గీత కార్మికులకు ట్రాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు అందరూ లైసెన్సులు పొంది ప్రభుత్వం కల్పించే సదుపాయాలు పొందాలని కోరారు. తదనంతరం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై గణేష్, కానిస్టేబుల్స్ ప్రసాద్, కిరణ్, గ్రామ గీతకార్మిక సంఘం అధ్యక్షుడు దంతూరి వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు మెడబోయిన శివానంద్, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహగౌడ్, డైరెక్టర్ దంతూరి ఈశ్వరయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం పెద్దలు దొంకేన ప్రభాకర్‌గౌడ్, నకిరేకంటి బాలయ్యగౌడ్, దొంకేన శ్రీనుగౌడ్, నకిరేకంటి శ్రీనుగౌడ్, ఎరుకలి శ్రీరామ్‌గౌడ్, దొంకేన శేఖర్ గౌడ్, దొంకేన విమలకర్ గౌడ్, దొంకేన అశోక్‌గౌడ్, గంగాదేవి కిష్టయ్య, రావులవెంకటేష్, దొంకేన పాండురంగంగౌడ్, మెరుగులక్ష్మణ్, తుపాకుల నర్సింహ, దొంకేన రవి, దొంకేనరాజు, నకిరేకంటి జనార్దన్‌గౌడ్, దొంకేన అనిల్‌గౌడ్, నకిరేకంటి నరేష్‌గౌడ్, దొంకేన ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం హోమియోపతితోనే సాధ్యం

ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం హోమియోపతి తోనే సాధ్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ రైతు బజార్ ఎదురుగా గల లైన్లో బి రాంబాబు డి కోటాచారి, పి బ్రహ్మచారి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన యూనికేర్ హోమియోపతి హాస్పిటల్ ను ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ డి సి సి అధ్యక్షుడు శంకర్ నాయక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనారోగ్యం అయిన శస్త్ర చికిత్స లేకుండా నయం చేయగల ప్రపంచంలో ఏకైక వైద్యం హోమియోపతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ అధ్యక్షులు పగిడి మర్రి గోవర్ధన చారి, పట్టణ అధ్యక్షులు ద్రోణాచారి లతోపాటు కాంగ్రెస్ నాయకులు బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కోలో ఏఈ ఉద్యోగం సాధించిన నాంపల్లి మండల వాసి

నవతెలంగాణ - నాంపల్లి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జెన్ కో ఫలితాల్లో నాంపల్లి మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన నారవరం రాజశేఖర్ చారి అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించారు. ఈ సందర్భంగా అతనికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మిత్రులు, పలువురు అభినందనలు తెలిపారు.

ప్రజావాణి బుధవారానికి వాయిదా

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు ప్రజావాణి నోడల్ అధికారి దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు పేర్కొన్నారు.. ఈ మార్పును గమనించ అర్జీదారులు బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-డిండి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటూ ఆదుకుంటుందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, ఆ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గిరమోని సైదులు ఇటీవల వెన్నెముక శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని సైదులును సోవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదులు కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

లక్ష్మీదేవమ్మ మృతి బాధాకరం

మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఆడపాల శేఖర్‌రెడ్డి తల్లి లక్ష్మీదేవమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చెరుకుపల్లి గ్రామంలో లక్ష్మీదేవమ్మ మృత దేహాన్ని ఆయన సందర్శించి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, డిండి పట్టణ అధ్యక్షులు గెరమోని శ్రీనివాస్, నాయకులు బల్మూల తిరుపతయ్య, నాయకులు బొడ్డుపల్లి జయంత్, వెంకటేష్ నాయక్, విజయ్ ఎం డి రషీద్, పీర్ మహమ్మద్ ,తదితరులు ఉన్నారు.

గణేష్ నవరాత్రి వేడుకలను శాంతి యుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని ప్రజలంతా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతి యుతంగా జరుపుకోవాలని మునుగోడు తాసిల్దార్ నరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా తాసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ మండలంలో నెలకొల్పిన వినాయకుల వద్ద గణేష్ నవరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకొని వినాయక నిమజ్జనం చేసేవరకు మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాధుని కోరుకున్నట్లు తెలిపారు. తాసిల్దార్ నరేందర్ , డిప్యూటీ తాసిల్దార్ నరేష్ అను కమిటీ సభ్యులు శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్ , సర్వేయర్ బొడ్డుపల్లి అశోక్ ,అర్చకులు బొల్లోజు శ్రీకాంతా చార్యులు , యసరాణి శ్రీను,యాసరాణి దినేష్, యాసరాణి వంశి క్రిష్ణ, యాసరాని రవి, దొమ్మాటి గణేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

మా బాధలు ఇంకెవరు పట్టించుకుంటారు?

- రోడ్లను ఆక్రమించిన కంపచెట్లు
- స్పృహ కోల్పోయిన ఆర్ అండ్ బీ అధికారులు
- ప్రమాదపు అంచున వాహనచోదకులు



నవతెలంగాణ-రామన్నపేట

రోడ్డుపై గుంతలు పడ్డాయి, రోడ్లను కంప చెట్లు ఆక్రమించుకున్నాయి, మేము బాధలు పడుతున్నాం.. ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులకు వివిధ రూపాలలో వినతి పత్రాలు అందజేసిన, మా ఆవేదనను, ఆక్రందనను తెలియపరిచిన పట్టించుకున్న పాపాన పోవడం లేదు. రెండు రోజుల్లో మీ బాధలు తీరుస్తామని చెప్పిన ఆర్ అండ్‌బీ అధికారులు పత్తా లేకుండా పోయారు. అందుకే వారు మొద్దునిద్రలో కాదు అసలు స్పృహలోనే లేరని వాహనదారులు ఆరోపించారు. మండల కేంద్రంలోని దుబ్బాక రోడ్డులో గుంతలుగా ఉండడంతో పాటు అనేక మూలమలుపులు అక్కడే అనేక కంపచెట్లు రోడ్డు విరువైపుల వేపుగా పెరిగి రోడ్లను ఆక్రమిస్తున్న దృశ్యాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఎదురుగా ఈ వాహనం వస్తుందో లేదో కూడా తెలియకుండా వాహన చోదకులు ప్రమాద అంచున భయాందోళనలతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిరంతరం ఈ రోడ్డుపైన ప్రయాణిస్తున్న ఈ రోడ్డు స్థితిగతులను చూడకపోవడం, పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. అదేవిధంగా మండలంలోని లక్ష్మాపురం, జనంపల్లి, నిదాన్‌పల్లి గ్రామాలకు వెళ్లే దారిలో కూడా రోడ్లను కంప చెట్లు ఆక్రమించిన పరిస్థితి నెలకొని ఉంది. ఎవరైనా వాహన చోదకుల కష్టాలను పట్టించుకోని రోడ్లకు ఇరువైపులా ఇబ్బందికరంగా ఉన్న కంప చెట్లను తొలగించి, గుంతలను పూడ్చి మరమ్మతులు చెయ్యాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆటో నడుపుతున్నాం

ఆటోడ్రైవర్ శ్రీను



రోడ్డు ఎలా ఉన్నా ఇల్లు గడవాలంటే నాల్గు వేళ్ళు నోట్లోకి వెళ్లాలంటే ఆటో నడపాల్సిందే. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుపుతున్నాం. రోడ్డు గుంతలే కాకుండా ఎన్నో మూలమలుపులు ఉన్నాయి. కంపచెట్లు రోడ్డు మధ్యలోకి వచ్చేస్తున్నాయి. ఆటోలోని ప్రయాణికులకు కూడ కప్ప చెట్లు తాకి స్వల్ప గాయాలవుతున్నాయి. అనేకసార్లు రోడ్డు గుంతలను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లందరం కలిసి మట్టితో తాత్కాలికంగా పూడ్చాం. అయినా ఏం లాభం కొద్దిరోజులకే ఆ మట్టి పోయి తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. దయచేసి అధికారులు పూర్తిస్థాయి రోడ్డు నిర్మించాలని కోరుకుంటున్నాం.

రేపు ప్రయివేటు టీచర్స్ సన్మాన సభ

నవ తెలంగాణ-సూర్యాపేట

రేపు (సెప్టెంబర్ 11న) సాయంత్రం 3 గంటలకు స్థానిక హైటెక్ బస్టాండ్ దగ్గర గల యుటిఎఫ్ ఆఫీస్‌లో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్స్‌లకు సన్మానసభ నిర్వహించబడనుందని టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే. నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరోగ్యశ్రీ, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు అమలు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు అరకొర వేతనాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడం లేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులు లేక ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని, ఎటువంటి ఫీజులు లేకుండా వారు ఫ్రీ ఎడ్యుకేషన్ పొందాలని డిమాండ్ చేశారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా విద్యాధికారి కే. అశోక్ కుమార్, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్, తదితర ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి జానయ్య వీరు సోమరాజ్, వీరన్న, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఇంటింటా పోషణ సంబరాలు

నవతెలంగాణ-డిండి

ఇంటింటా పోషణ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్లు రేణుక తెలిపారు. సోమవారం డిండి ప్రభుత్వ పాఠశాలలో, కస్తూర్బా స్కూల్ లో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తో ఇంటింటా పోషణ సంబరాల ప్రతిజ్ఞ చేయించారు. ఆకుకూరలు, మొలకెత్తిన గింజధాన్యాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, ప్రతి ఒక్కరూ ఆహారంలో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అంజలి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, కెజీబివి ప్రిన్సిపాల్ పున్న లక్ష్మీ, టీచర్లు, అంగన్వాడి టీచర్లు, మంగమ్మ, సత్యవాణి, చంద్రకళ, లావణ్య, ఆయాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియా బేగం, కస్తూరిబా గాంధీ వార్డెన్ జ్యోత్స్న ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థి నులచే ప్రతిజ్ఞ చేయించారు. చిరు ధాన్యాల వినియోగంపై విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మంజుల, సువర్ణ, వరలక్ష్మి, నాగలక్ష్మి, అరుణ, సరిత, శ్రావణి, రోజారాణి, మంగమ్మ, రజిత, రమాదేవి, శోభారాణి పాల్గొన్నారు.

ఎస్ఐ వీరబాబు పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని నాగార్జున సాగర్, హైదరాబాద్ జాతీయ రహదారిలో చలకుర్తి ఎక్స్ రోడ్ తుమ్మ చెట్టు వద్ద వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఎస్ఐ వీరబాబు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సల్ల హనుమంత్ రెడ్డి, బాసు నాయక్, ముదిరెడ్డి బ్రహ్మారెడ్డి , రమేష్ , నాగరాజు, శ్రీను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'మావో ఆశయ సాధన కోసం కృషి చేయాలి'

నవతెలంగాణ-నూతనకల్

మార్క్సిస్ట్ మావోపాధ్యాయుడు మావో ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మావో 48వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసే ఘన నివాళులర్పించి మాట్లాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, చీమల సోమయ్య, ముండ్ల మల్లయ్య, యలమకంటి సత్తయ్య, పులుసు రాములు, కట్ట సేనారెడ్డి, యలమకంటి దినేష్, జటంగి శేఖర్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజల సౌకర్యార్థం కుషాయిగూడ డిపోకు చెందిన ఈసీఐఎల్ నుండి తిమ్మాపూర్ వరకు గల ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. గోపాలపురం, నాగాయపల్లి, బోయిన్ పల్లి గ్రామాల నుండి తిమ్మాపూర్ స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులను పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లుగా గ్రామానికి బస్సు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి బస్సు తెచ్చినందుకు ఎమ్మెల్యేకు గ్రామప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మాజీ జెడ్పీటీసీ చీరల రాజేశ్వర్‌యాదవ్, మర్రి కృష్ణారెడ్డి, రాజునాయక్, మాజీ ఛైర్మన్ మోకు మధు, సూదన్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి,మండల ఫిషర్మెన్ కమిటి ఛైర్మెన్ కాశమైన కనకరాజు,సీనియర్ నాయకులు పాశం బాలకృష్ణ ముదిరాజ్,మండల నాయకులు తునికి మహేష్, వెంకటేష్, బాలకృష్ణ, కృష్ణ, వెంకటేష్, కనకరాజు, పాండు, కృష్ణమూర్తి, బాలనరసింహ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మొదటి స్థానంలో ఉంచాలనే దృఢ సంకల్పంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేపట్టిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జాగృతి పోలీసు కళా బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బి. మహేష్ కుమార్ ను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. పూల బుకే అందజేశారు. ఆయన వెంట టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

ఐటీఐలో నాలుగో దశ అడ్మిషన్లు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీ లలో మిగిలిన సీట్ల కోసంఈ నెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీచేసినట్లు నల్గొండ జిల్లా ఐటీఐల కన్వీనర్, ఎ. నర్సింహ్మా చారి సోమవారం ఒక ప్రకటనలో తెలపారు.సూచించిన తేదీ లోగా ఉదయం 11 గంటల వరకు iti.telangana.gov.in వెబ్ సై ట్ లో వివరాలను న మోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే 1, 2, 3 ఫేజ్ లలో నమోదు చేసుకున్న వారు నమోదు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.నమోదు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీ తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో భౌతికంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో ఈ నెల 11 నుండి 20వ తేదీలోగా ప్రతిరోజు ఉదయం 11 గంటలకు హాజరై అడ్మిషన్లను పొందాలని తెలిపారు. మరినీ వివరాలకు 9948947670, 970111928 2 ను సంప్రదించాలని పేర్కొన్నారు. 1,2, 3 ఫేజ్ లలో సీటు కేటాయించ బడిన అభ్యర్థులకు ప్రస్తుతం అవకాశం ఉండదని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ సెల్ వెన్నెముక

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ సెల్ వెన్నెముక అని ఆ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి అన్నారు.సోమవారం నల్లగొండలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ ఎస్సీ సెల్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.జిల్లాలో ఎస్సీ సెల్ విభాగాన్ని మరింత పటిష్టం చేసి పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తామని అన్నారు. ం అనంతరం జిల్లా కమిటీలను నియమించారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెరిక హరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాదరి అనిల్, పట్టణ అధ్యక్షుడిగా చిరుమర్తి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడిగా కాంపల్లి కృష్ణతో పాటు పలు మండల కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, బోడ ప్రభాకర్, ఇరిగి ప్రసాద్, గణేష్ , కిర్ణే స్వామి, అశోక్, మహేందర్, నరేష్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇచ్చేవరకు సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జీతాలు ఇచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని మెడికల్ కళాశాల శానిటేషన్ వర్కర్లు, హోంగార్డులు స్పష్టం చేశారు. పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాల ఎదుట శానిటేషన్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్ లు చేస్తున్న సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు శానిటేషన్ సిబ్బంది మాట్లాడుతూ ఐదేండ్లుగా మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాల కాలంలో ఏ నెలలో కూడా వేతనాలు సక్రమంగా చెల్లించలేదని ఈఎస్ఐ, పిఎఫ్, కట్టలేదని ఆరోపించారు.

డీఎస్పీ మద్దతు

జీతాలు సక్రమంగా ఇప్పించాలని కోరుతూ సమ్మె చేస్తున్న మెడికల్ కళాశాల సిబ్బందికి ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు శంకర్, జగన్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాయకులు సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా అభ్యున్నతికి ట్రస్మా ఐక్యత చాలా అవసరం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

విద్యా అభ్యున్నతి కి ట్రస్మా ఐక్యత చాలా అవసరమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూదన్ అన్నారు.సోమవారం స్థానిక ఆదిత్య పాఠశాల, చైతన్య నగర్ మిర్యాలగూడ లో డివిజన్, టౌన్, మండల వ్యవహార్తల, సమావేశం ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం. రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యారంగంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర ఎంతో ఉన్నతమైందని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు మానవ వనరుల సంపద తయారు చేయడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి రాములు, వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీ రామ కవచం నాగరాజు, కొలనుపాక రవి కుమార్, పల్లె వినయ్ కుమార్, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, రాధా కృష్ణ, మారుతి అమరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీపతి శ్రీనివాస్, జయరాజ్, అల్లుగబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, అహ్మద్, ఓరుగంటి శ్యామ్, సాయిశ్రీనివాస్, పి. రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండల కేంద్రానికి చెందిన బద్దెల వసంత కీ.శే నాగరాజు ల కుమారుడు- కుమార్తె అవినాష్ ,నిహారిక ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏడుకొండలు,మాజీ మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు,చవ్వ నాసర్ రెడ్డి, శాఘం కోటి రెడ్డి,పల్లె నరేష్, రామాంజి, మెండే సైదులు యాదవ్, పిల్లి అభినయ్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి అవసరం

- పంచాయతీ కార్యదర్శులకు అడ్వాన్స్ తీసుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి
- ఆసుపత్రులు, పాఠశాలలను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ప్రత్యేక అధికారులు రానున్న రెండు నెలలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చిన్న చిన్న పనులు చేసేందుకు గాను పంచాయతీ కార్యదర్శులకు అడ్వాన్స్ తీసుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మంగళవారం ఒక గ్రామాన్ని సందర్శించాలని, గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి తప్పనిసరిగా గడ్డి కోసే యంత్రాన్ని కొనుగోలు చేయాలని, పిచ్చి మొక్కలన్నిటిని తీసేయాలని, చెత్తను సేగిరిగేషన్ షెడ్లలో వేయాలని చెప్పారు.ప్రజావాణిలో స్వీకరించిన అన్ని ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, పాతవి 15 రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీలలో సైతం మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు రక్షిత తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని, జిల్లా అధికారులకు కొన్ని వార్డులను తనిఖీ చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను కోరారు. తాగునీరు లీకేజీ కాకుండా చూడాలని, శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. నియోజకవర్గాల లో పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికై నియమించబడిన ప్రత్యేక అధికారులు మరోసారి వారికి కేటాయించిన పాఠశాలలు, ఆసుపత్రులు తిరిగి నివేదిక ఇవ్వాలని అన్నారు. మొదటి విడత పాఠశాలలో చేపట్టిన పనులను బుధవారం నాటికి పూర్తి చేయాలని రెండో విడతలో భాగంగా కిచెన్ షెడ్లు కంప్యూటర్ ల్యాబులు,మరమ్మతు ల పై దృష్టి సారించాలన్నారు.గ్రామాలలో మున్సిపాలిటీలలో తప్పనిసరిగా పారిశుద్యం తోపాటు, మొక్కలు నాటే కార్యక్రమం పురోగతిలోకి రావాలని సూచించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజలక్ష్మి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సంఘం డెయిరీ విస్తరణ పనులు

- ఆందోళన చెందుతున్న పరిసర ప్రాంత గ్రామస్తులు
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘండెయిరీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తమ తయారి సామర్థ్యాన్ని నాలుగు రెట్లు పెంచుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని దీనితో పర్యావరణ కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని ప్లాంట్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ నగర్ గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ పరిసర ప్రాంతంలో వీటి డెయిరీ సంస్థ గతంలో 50 వేల లీటర్ల పాల ఉత్పత్తికి సంబంధించి అనుమతులు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిందని, సంస్థలో లోపాలు, నిర్వహణ సమస్యల వల్ల ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బందులను అధిగమించలేని పరిస్థితిలో రుణాలు అందించిన బ్యాంకు అధికారులు చేసిన మోసం కారణంగా వీటి డెయిరీ ఫ్యాక్టరీని సంగం డెయిరీ సంస్థ బ్యాంకు వారు వేసిన వేలంపాటలో అతి తక్కువ ధరకు వీటి డెయిరీ సంస్థను అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇటీవల ప్రారంభించిన నూతన యజమాన్యం ఇప్పటికే రెడ్ జోన్ లో ఉన్నప్పటికీ సంఘం డైరీ కాలుష్య నివారణ బోర్డు నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 50 వేల లీటర్ల నుండి 2. 5 లక్షల లీటర్ల వరకు పెంచే విధంగా విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నారని, దీని ద్వారా కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ డెయిరీ కి సమీపంలోనే తుంగపాడు బంధం ఉందని,డెయిరీ నుండి విడుదలయ్యే వృథా నీరు తుంగపాడు బంధంలో కలుపుతున్నారని, అంతే కాకుండా పాలశీతలీకరణ సమయంలో ఉపయోగించే రసాయనాల ద్వారా భూమిలోకి ఇంకి పరిసర ప్రాంతాల భూగర్భ జలాలు విషపూరితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ ఫ్యాక్టరీ పరిసరాల్లోనే 800 విద్యార్థులు విద్యాభ్యాసం చేసే గురుకుల పాఠశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఒక నూతన రెసిడెన్షియల్ వెంచర్ లు ఉన్నాయని వీటితోపాటు సుమారు ఐదు గ్రామాలు ఈ డెయిరీ వెదజల్లే పొల్యూషన్ వల్ల ఇబ్బంది పడే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, విస్తరణ నిర్మాణ పనులు నిలిపివేసి చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కాలుష్య నివారణ అధికారికి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటికి ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవ తెలంగాణ- మిర్యాలగూడ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామ శివారులోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..టాటా నెటవర్క్ కేబుల్స్‌ను సరిచేస్తున్న క్రమంలో భాగంగా హైవేపై బొలోరో వాహనాన్ని పక్కకు ఆపి పనులు చేస్తుండగా మిర్యాలగూడ నుంచి గుంటూరు వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ఆగి ఉన్న బొలోరోను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా గాయాలపాలైన వారిని మిర్యాలగూడకు తరలించారు. మృతులు దేవరకొండకు చెందిన మహమ్మద్ రిజ్వాన్(36), కొండభీమనపల్లి గ్రామానికి చెందిన పంబాల ఆదిత్య (21)లు ఉన్నారు. అదేవిధంగా బొలోరో వాహనంలో ఉన్న ఎర్ర జాషువాకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతదేహాలను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. ఆదిత్య తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ ఇ.రవి తెలిపారు.

శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

నాగార్జునపేట గ్రామ పంచాయతీ మఠవాగు వద్ద ఉన్న శ్రీకృష్ణ దేరరాయల కాలం నాటి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి ప్రజా ఆరోగ్య నిపుణులు ఆంగోతు స్వామి నాయక్ రు .6700 లు ఆర్థిక సహాయాన్ని సోమవారం ఆలయకమిటికి అందించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ వారసత్వ సంపదైన సంస్కృతి, సంప్రదాయాలు, పురాతన కట్టడాలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈపురాతన ఆలయ పునర్నిర్మాణంలో అందరూ పాలుపంచు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆంగోత్ శ్రీను ,దీరావత్ బిచ్చు , ముణావత్ హరియా ,రమావత్ రవి ,దెపావత్ మంగ్తా తదితరులు పాల్గొన్నారు.

విద్యా అభ్యున్నతికి ట్రస్మా ఐక్యత చాలా అవసరం

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

విద్యా అభ్యున్నతి కి ట్రస్మా ఐక్యత చాలా అవసరమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూదన్ అన్నారు.సోమవారం స్థానిక ఆదిత్య పాఠశాల, చైతన్య నగర్ మిర్యాలగూడ లో డివిజన్, టౌన్, మండల వ్యవహార్తల, సమావేశం ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎం. రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యారంగంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర ఎంతో ఉన్నతమైందని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు మానవ వనరుల సంపద తయారు చేయడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి రాములు, వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీ రామ కవచం నాగరాజు, కొలనుపాక రవి కుమార్, పల్లె వినయ్ కుమార్, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, రాధా కృష్ణ, మారుతి అమరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీపతి శ్రీనివాస్, జయరాజ్, అల్లుగబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, అహ్మద్, ఓరుగంటి శ్యామ్, సాయిశ్రీనివాస్, పి. రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.